[www.appgv.org](http://www.appgv.org)

[appgv.email@gmail.com](mailto:appgv.email@gmail.com)







## ఆది గురువు బ్రహ్మోత్సవాలు - మొదటి రోజు

నీవు ఎవరు ?
భగవంతుడు ఎవరు ?
నీకు భగవంతుడితో అవసరం వుందా? లేదా?
వుంటే ఎలా?
నీకు అవసరము వున్న భగవంతుడిని నువ్వు ఎక్కడ, ఎలా చూడగలవు ?
ఇలాంటి ప్రశ్నలకు జవాబు Day - 1 అనుగ్రహ భాషణం.
భగవంతుడు :- The source, ultimate source.
సృష్టించింది భగవంతుడు అయితే సృష్టింపబడింది నీవు.
భగవంతుడి చేత సృష్టింపబడ్డ నీవు భగవంతుడి బిడ్డలాంటివాడివి.
భగవంతుడు రారాజు అయితే నీవు యువరాజు
అంటే నీకు సకల ఐశ్వర్యాలు అనుభవించటానికి, సృష్టిలో జీవించటానికి, ఆనందించటానికి, వృద్ధి పొందటానికి, నీదైన రీతిలో వ్యవహరించటానికి నీకు హక్కు కలదు.
ఈ సృష్టిలో నీ తర్వాతే ఎవరైనా
అవును ఈ సృష్టిలో నీ తర్వాతే ఎవరైనా
ఈ సృష్టిలో నీ తర్వాతే ఎవరైనా
ఎందుకంటే నీవు అర్హత కలవాడివి.
ఏంటి ఆ అర్హత అంటే భగవంతుడి చేత సృష్టింపబడటం. అవును భగవంతుడి చేత సృష్టింపబడటమే నీకున్న అర్హత.
భగవంతుడి చేత సృష్టింపబడ్డావు. భగవంతుడిలో నుండి వచ్చావు అంటే నువ్వు భగవంతుడివి కాక మరి ఏమవుతావు? భగవంతుడిలో నుండి వచ్చావు అంటే నువ్వు భగవంతుడివి కాక ఏమవుతావు.
మనిషి కడుపులో నుండే మనిషి కాక ఇంకొకటి పుట్టదే?
మరి భగవంతుడిలో నుండి భగవంతుడు కాక ఇంకోటి పుడుతుందా?
కాబట్టి నీవే భగవంతుడివి.
ఎలాగో మళ్ళీ చెప్తున్నాను. నువ్వు భగవంతుడిలో నుండి

వచ్చావు కాబట్టి నువ్వే భగవంతుడు.
అందుకే నువ్వు కళ్ళారా చూడగల్గుతున్నావు, మాట్లాడగల్గుతున్నావు,
వినగల్గుతున్నావు, ఆలోచించగల్గుతున్నావు, తెలివిగా కార్యాన్ని
చెయ్యగల్గుతున్నావు, గుర్తుంచుకో గల్గుతున్నావు, మరిచిపోగల్గుతున్నావు
అన్ని అవయువాలు నీకు అనుగుణంగా పనిచేసుకోగల్గుతున్నాయి.
నువ్వు భగవంతుడివి కాబట్టే నీకు అన్ని అవయువాలు లొంగి పని చేస్తున్నాయి.
లేకపోతే నువ్వు చెప్తున్నావా తిన్న ఆహారాన్ని, అరిగించమని, దోమ కుడితే చెయ్యి
వెనక్కులాక్కోవాలి, ఇలాంటి పన్నీ నీకు తెలిసే, నువ్వు చెప్తే జరుగుతున్నాయా?
లేక నీకు లోబడి, నీ ప్రమేయం లేకుండా జరుగుతున్నాయా?
ఆలోచించుకో.
నీ అవయువాలు నీకు సహకరించకపోయినా, ఏ అవయువం లేక పోయినా నీవు
మనగల్గుతున్నావు. కళ్ళు లేకపోయినా, కాళ్ళు లేకపోయినా మనగల్గుతున్నావు
అంటే నువ్వు
భగవంతుడివే కదా!
వెంటనే ఒప్పుకోకపోయినా ఆలోచించుకుని, తర్కించుకుని
ఒప్పుకో మొత్తానికి ఒప్పుకో.
ఎందుకో రహస్యం చెప్పనా!
నువ్వు భగవంతుడిలో నుండే, భగవంతుడి ద్వారా
వచ్చావని విశ్వసించి, నేను భగవంతుడిలో నుండి వచ్చినవాడను కాబట్టి
భగవంతుడనే అని ఒప్పుకున్న మరుక్షణం, హృదయపూర్తిగా మనసు పూర్తిగా,
బుద్ధి పూర్తిగా ఒప్పుకున్న మరుక్షణం నువ్వు నీ కర్మ బంధనాల నుండీ
విడవడతావు. విడవడిన క్షణం నువ్వు ఒప్పుకున్న నిజాన్ని ఎరుగుతావు.
ఒకడికి పుట్టానని వాడికి లొంగి, ఒకడిని పుట్టించానని వాడిని పెంచుతూ
ఇరుక్కుపోకు మూర్ఖంగా, నిన్నైనా, నీ తండ్రి నైనా, నీ పిల్లలైనా సృష్టించింది
భగవంతుడే అని ఒప్పుకో. విడవడతావు. తర్వాత ఎరుగుతావు.
ఏది నేను భగవంతుడినైతే నాకు కన్పించాలిగా అనుకోకు, కనిపించాలంటే
నీకళ్ళు తెరవబడాలిగా, వాటికి వున్న బంధపు పొరలు తొలిగిపోవాలిగా,
తొలిగితేనేగా తెరవబడేది, కనబడేది, అనుభవమయ్యేది. కాబట్టి
ముందు నువ్వు
భగవంతుడి నుండి, భగవంతుడి ద్వారా పుట్టించబడిన



దానను నేను, అలాగే అందరూ అనుకో ఒప్పుకో అప్పుడు
కర్మ బంధనాల నుండీ ఒక్కసారిగా విడబడిపోతావు.
మరి నువ్వే భగవంతుడివి కదా. అందరూ భగవత్ స్వరూపాలు
సాక్షాత్ భగవంతుడే కదా. మరి ఇంకే భగవంతుడు
వున్నాడని, ఎక్కడికో వేరాలని ఏంటి అన్వేషణ,
సర్వాంతర్యామి అయిన భగవంతుడిని అన్వేషించవలా?
ఒక్కసారి ఆలోచించు
అన్వేషించక్కర్లేదు.
అన్వేషణ లేకపోతే మార్గం లేదు.
మార్గం లేదు కాబట్టి సాధన లేదు.
సాధన లేదు కాబట్టి ఫలితమూ లేదు.
ఏంటి ఫలితం లేదు అంటే నా దగ్గరికి రావటం ఎందుకు
అనుకుంటున్నారా?
నువ్వే ఫలానివి బిడ్డా! నా ఫలానివి! నన్ను నీవు, నిన్ను నేనే
ఆనందించి ఆస్వాదించటమే కదా నిజం.
నా వల్ల నీకు, నీ వల్ల నాకు కళ, పరపతి, శోభ.
మరి నేను ఎవరు అంటే
నువ్వు భగవంతుడవని, ఇలా వున్న ఆ నిజాన్ని ఎరుగ
గల్గుతావని, చెప్తున్నాను కదా, నిన్ను ఎడ్యుకేట్ చేస్తున్నాను
కదా నువ్వే భగవంతుడవని అందుకు నేను గురువుని
నువ్వు ఏమై వున్నావో మొదలు నుంచీ చెప్తున్నాను కాబట్టి
ఆదిని అనుభవించాను అనే కదా. నిజాన్ని నేను మొదటగా, ఆదిగా
అనుభవించాను అనే కదా అందుకు నేను ఆది గురువుని,
నిజాన్ని తెలుసుకున్నాను, అనుభవించాను, అనుభవింప
చేస్తున్నాను కాబట్టి పరిపూర్ణుడను.
గిరిధర్‌వాణి అనే రూప నామాలను స్వీకరించినవాడను
కాబట్టి నేను ఆది గురువును.
పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్‌వాణిని,
నేను భగవంతుడినే, నీవు భగవంతుడివే అని మీరే
చెప్తున్నారుగా మరి తేడా ఏమిటి?

ఏమిటంటే నువ్వు ఎదుటి వారి ఆకర్షణలో పడిపోయే
భగవంతుడివి. నేను ఎదుటి వారిని నా ఆకర్షణలో పడేసుకోగల
భగవంతుడిని.

You r God with temptations.

I am God without temptations.

ఒక వేళ నాకు temptations వున్నా దాన్ని నేను handle
చెయ్యగలను.

కానీ నిన్ను temptations hadle చేస్తున్నాయి కదా.

నీకు తల్లి అని, తండ్రి అని, భార్య, భర్త పిల్లలు, ఆస్తులు,
అక్రమ సంబంధాలు, సక్రమ సంబంధాలు, పరువు, ప్రతిష్ఠ, భగవంతుడిని
పొందేయాలి, కలిసిపోవాలి, అసలు నేనే భగవంతుడిని పొందేయాలి, కలిసిపోవాలి,
అసలు నేనే భగవంతుడిని, ఏంటేంటో temptations అవి నిన్ను handle చేస్తాయి.
నాకు నన్ను చూసుకోవాలన్న temptation తోనే సృష్టించాను హ్యాండిల్
చేసుకుంటున్నాను నా పద్ధతిలో.

కాబట్టి నన్ను ఆది గురువుగా ఒప్పుకుని గిరిధర్‌వాణి రూపనామాలను
ఆశ్రయించు.

నీకు నేను మన్నేమయి వున్నానో చూపానుగా నన్ను నమ్ము ఒప్పుకో. నామాట
స్వీకరించి ఆ మాట ద్వారా నిన్ను నీవు భగవంతుడిగా అక్కడి నుంచే
వచ్చినట్లుగా ఒప్పుకో కర్మబంధాల నుండి విడవడు.

నీకు ఈ మాటల ద్వారా విశ్రాంతని, నిర్మలత్వాన్ని, కల్గించాను కాబట్టి నేను
ఆది గురువునే. ఒప్పుకుంటావా?

ఈ విశ్రాంతలో, నిర్మలత్వంలో వుండు.

నువ్వు భగవంతుడిలో నుండి వచ్చిన దానివే అంటే నీకు ధైర్యం వచ్చింది కానీ
అహంకారం రాదు. అందుకే నన్ను ఆది గురువు అనేది. Side effects రాకుండా
చూసుకోగలను నేను ఈ విశ్రాంతలో నిర్మలత్వంలో కళ్ళు తెరవబడి, నేను
చెప్పిన నిజాన్ని ఎరుగుతూ వుండు. కనీసం సిద్ధంగా వుండు.

నేను నీకు భగవంతుడిగా ఆస్వాదించాలా?

భగవంతుడిని ఆస్వాదించాలా?

అనేది తెలియచెప్తాను.



## ఆది గురువు బ్రహ్మోత్సవాలు - రెండవ రోజు

నిన్ను నువ్వు భగవంతుడిగా గుర్తించుకున్నావు. ఒప్పుకున్నావు.
వెంటనే నీ కర్మబంధాలు తొలిగిపోయాయి.

నీకు ఇప్పుడు కలిగే సందేహం :-

"నేనే భగవంతుడిని అయితే ఇప్పుడు నేనేం చేయాలి? భగవంతుడిగా నిలబడి
ఆనందించాలా?

భగవంతుడిని ఆస్వాదించాలా?

ఇది నీకే కాదు. ఎంతటి సిద్ధిలో వున్న వారికైనా, ఎంతటి
అవతారపురుషుడికైనా సందేహమే.

ఆ సందేహాన్ని దూరం చేసి నన్ను నేను మరోసారి "ఆదిగురువుగా"
నిరూపించుకుంటున్నాను.

నా నిజాన్ని, నీకు అనుభవింపచేసి "పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్‌వాణిగా" మరల
నీకు ప్రకటమవుతాను.

నీ సందేహానికి సమాధానం :-

ముందు నువ్వు భగవంతుడిని ఆస్వాదించాలి.
ఆస్వాదిస్తూ, ఆస్వాదిస్తూ, భగవంతుడిగా నిలబడగల్గాలి.
భగవంతుడిగా వుంటూ ఆనందించాలి.
మరల తిరిగి కిందకు అంటే భగవంతుడిని ఆస్వాదించాలి.
ఇంతా చేస్తూ చివరకు ఏమీ లేక ఖాళీ అయిపోవాలి.

2) భగవంతుని ఆస్వాదిస్తూ భగవంతుడిగా నిలబడాలి.
↑ ↓
1) భగవంతుడిని ఆస్వాదించాలి.
↓
4) ఖాళీ 3) తిరిగి భగవంతుని ఆస్వాదించాలి.

ఈ బాక్స్‌లో వున్నది ఒక ప్రక్రియ అయితే ఈ ప్రక్రియ జరిగేటప్పుడు, జరగకముందు జరిగాక కూడా ఖాళీగా వుండాలి.

ఇది సమాధానం, ఈ సమాధానం ఏ కొందరికైనా తెలిసి వుండవచ్చు కానీ ఎవరికీ అనుభవం అవ్వదు.

ఈ మాటలు విన్న మాటలే లాగా వుండవచ్చు కానీ, maintain చేసుకోవాలంటే కుదరని మాటలు.

ఎవరైనా భగవంతుడిగా నిలబడగల్గవచ్చు లేదా భగవంతుడిని ఆనందించవచ్చు భక్తుడిలాగా కానీ, రెండూ ఏకకాలంలో సాధ్యం కాలేదు ఇప్పటి దాకా ఎవరికీ, ఏ ఒక్కరికి సాధ్యమైనా ఆ ప్రక్రియ చేస్తూ ఖాళీగా ఉండలేరు.

అది ఎలా సాధించాలో నేనే ఎడ్యుకేట్ చేస్తాను.

1. భగవంతుడిని ఆస్వాదించాలి :- (First Step)
   భగవంతుడిని ఆస్వాదించటం మాకెందుకు తెలీదు, పుట్టినప్పటి నుంచి నేను చేస్తున్న పని అదే కదా అనుకోవద్దు. మీకు తెలిసింది భగవంతుడిని భక్తిగా కొలవటం, పూజ చేయుటం, భగవంతుడికి భయపడటం, భగవంతుడిపై ఆధారపడటం, భగవంతుని ప్రేమిస్తున్నాము అనుకొని మోహించటం, భగవంతుడిని అన్వేషించడం, భగవంతుడి స్థితి గతులు పొందాలని ఆశపడటం ఇలాంటివి అందరికీ తెలిసినవి. ఇవి భగవంతుని ఆస్వాదించినట్లు అవ్వదా అంటే అవ్వదు. ఏది చేసినా భగవంతుడా అనే కదా చేస్తోంది. మరి అది భగవంతుడిని ఆస్వాదించటం అవ్వదా అని బల్ల గుద్ది మరీ అడిగితే నేనూ అంతే గట్టిగా అవ్వదు అని చెప్తాను. ఎందుకంటే నేను ముందే ఏమి చెప్పాను ఈ ప్రక్రియ మొత్తంలో ఖాళీ maintain అవ్వాలి అన్నాను. కానీ నీకు ఆ ఖాళీ maintain అవ్వట్లేదు కదా మరి నువ్వు ఆస్వాదించినట్లు కాదు. ఆహా, ఓహో అనకుండా ఎలా ఆస్వాదించాలి అని అడిగద్దు. నేను అంటోంది అలా కాదు. observe carefully



2. భగవంతుని భక్తిగా కొలుస్తూ :-
   ఇంకా ఇలా చేయాలి, అలా చేయాలి అని చేసేదాంట్లో వుంటే నీ పనిని నువ్వు ఆస్వాదించినట్లు.
   చేస్తూ పులకాలు వచ్చాయి అన్నట్లు వుంటే భ్రమను ఆస్వాదిస్తున్నట్లు, చేస్తూ నాకు వారు కనిపించారు, వీరు కనిపించారు నేను ఏదో అయిపోయాను అంటే అబద్ధాన్ని ఆస్వాదించినట్లు, చేస్తూ నాకు మహిమ వచ్చింది, నేను ఏది చెప్తే అది జరుగుతోంది అంటే లేని దాన్ని ఆస్వాదించినట్లు.
   ఎందుకంటే భగవంతుడు చెప్తే జరుగుతుంది కానీ నువ్వు చెప్తే జరగటం అన్నది లేదు కదా.
   నువ్వు మన భక్తుడిగా establish అవ్వాలని చూస్తే నీ కీర్తిని నువ్వు ఆస్వాదించినట్లు.
   మరి ఇన్ని చేస్తున్న నువ్వు ఎక్కడ ఖాళీగా వున్నావు.
   ఏమీ అనక, అనుకోక, పూజ భారాన్ని బాబాకి అప్పగించి ప్రశాంతంగా పూజించినట్లయితే నువ్వు ఖాళీగా వున్నట్లు
2. భగవంతుడంటే భయముంటే భయాన్ని ఆస్వాదిస్తున్నావు ఖాళీగా లేవు.
3. భగవంతుడిపై ఆధారపడితే, పని అయితే ఆనందిస్తావు అవ్వకుంటే నిందిస్తావు. అంటే భగవంతుడి సేవను ఆస్వాదిస్తావు కానీ భగవంతుడిని ఆస్వాదించట్లేదు. ప్రార్థనలోనో, ఆనందించటంలోనో, నిందిస్తూనో బిజీగా వుండి ఖాళీగా లేవు.
   భగవంతుడిపై ఆధారపడి ఖాళీగా వుండటం అంటే నీకు కనీసం ప్రార్థన చేయాలన్న తలంపు కూడా రాదు. మరి ఆధారపడినప్పుడు ప్రార్థన దేనికి, ఆందోళన దేనికి, దిగులు, విచారం దేనికి.
   భగవంతుడిపై ఆధారపడితే నిజంగా ఆధారపడితే స్వేచ్ఛగా వుండొచ్చు స్వేచ్ఛగా వుండి భగవంతుడిని ఆస్వాదించవచ్చు.
4. భగవంతుడిని ప్రేమించాలంటూ, తిరిగి ప్రేమించబడాలంటూ, ఎవరో ప్రేమించబడుతున్నారంటూ బిజీగా వున్నావు ఖాళీగా లేవు.
   భగవంతుడుని ప్రేమిస్తే, ప్రేమిస్తూ ప్రేమగా భగవంతుడిని ఆస్వాదిస్తూ

వుంటాము కానీ లెక్కలు చూసుకోముగా రిటర్న్స్ గురించి.
ప్రేమించటంలో బిజీగా వుండము. ప్రేమగా ఖాళీగా వుంటాము. రెంటికీ తేడా చెప్పాను.
పెళ్ళి చేసుకుని వెళ్ళిన ఆడపిల్ల, తను పిల్లలు కని వారిని పోషిస్తూ బాగోగులు చూసుకుంటూ బిజీగా వుంటుంది.
అంటే పిల్లల్ని ప్రేమించటంలో బిజీగా వుంది.
అదే ట్రిప్‌లో ఆ అమ్మాయి తల్లిదండ్రులను ప్రేమిస్తూ వుంది.
తల్లిదండ్రులను ప్రేమిస్తూ ఖాళీగా వుంది.
ప్రేమగా తల్లిదండ్రులను గుర్తు చేసుకుంటుంది దానిలో భావం, ఆందోళన, విచారం ఏమీ వుండదు.
కానీ పిల్లల్ని ప్రేమించడంలో బిజీగా వుంటుంది.
అది ప్రేమించటంలో బిజీగా వుండటానికి, ప్రేమగా ఖాళీగా వుండటానికి తేడా.
ప్రేమగా ఖాళీగా వుంటేనే భగవంతుడిని ఆస్వాదిస్తున్నట్లు ప్రేమగా ఖాళీగా వున్న నిన్ను చూస్తే ప్రతి ఒక్కరికి నీ పట్ల ఆరాధన కలుగుతుంది. చివరికి భగవంతుడికి కూడా.

5. అన్వేషిస్తే ఆస్వాదించేది చెమటనే కానీ భగవంతుడిని కాదు. అన్వేషిస్తూ ఖాళీగా వుండటం అసాధ్యం. అన్వేషిస్తూ కూడా ఖాళీ అయ్యే ఉపాయం ఆదిగురువుని ఆశ్రయించి నీ అన్వేషణా భారాన్ని వారికి అప్పగించటం. కాబట్టి అన్వేషిస్తున్న వారందరూ ఆది గురువు గిరిధర్‌వాణీని ఆశ్రయిస్తే భగవంతుడిని ఆస్వాదించగల్గుతారు ఖాళీగా
6. స్థితిగతులు పొందాలని ఆశపడితే వచ్చేది బూడిదే.
భగవంతుడు సంతోషించి తనంతట తను ఇచ్చేదే కానీ సాధించుకునేది ఏదీ లేదు. ఇది ఎవరూ ఒప్పుకోలేని నిజం. కష్టపడి సాధించాలనుకోవటం కల్ల
ఎవరికైనా ఖాళీ వస్తుందేమో కానీ ఆశపడే వాడికి ఖాళీ రాదు. ఆశపడితే వచ్చేది కాదని వాడు గుర్తిస్తే తప్ప.



కాబట్టి మీరు భగవంతుడిని ఆస్వాదిస్తున్నాము అని చేసే పనులలో ఇన్ని దోషాలు వున్నాయి. వాటిని తొలగించుకుంటే మొదటి స్టెప్ బానే అవుతుంది. ఇవన్నీ కాకుండా భగవంతుడిని ఆస్వాదించటం, అదీ ఖాళీగా వుండి ఆస్వాదించడం అంటే
ఆది గురువు గిరిధర్‌వాణీని ఇష్టపడి, ఆశ్రయించితే, నీ ఇష్టమే నీ చేత ఆస్వాదింపచేస్తుంది.
ఎలాగంటే నీ ఇష్టమే నీకు బాబాని కనిపింపచేస్తుంది,
వినిపింప చేస్తుంది, గుర్తులో వుంచుతుంది, మరుపు లేకుండా చేస్తుంది, అనుభవింపచేస్తుంది. దానంతట అదే ఆస్వాదింపు జరుగుతుంది. నువ్వు ఖాళీగా వుంటావు.
అదే నువ్వు, చూస్తే బాబానే చూడాలి, వింటే బాబానే వినాలి, గుర్తిస్తే బాబానే గుర్తించాలి, అనుభవిస్తే బాబానే అనుభవింపచేయాలి అని బయలుదేరకు ప్రయత్నంలో పడిపోయి, సందేహాలతో బిజీగా వుంటావు.
మనస్ఫూర్తిగా ఇష్టపడు ఆది గురువు అని, సర్వజ్ఞుడని, పరిపూర్ణుడని, నిత్యసుఖైకానంద స్వరూపుడని, భగవంతుడిని, గిరిధర్‌వాణీని ఇష్టపడు. నీ ఇష్టమే నీ చేత భగవంతుడిని ఖాళీగా ఆస్వాదింపచేస్తుంది.
నువ్వు ఖాళీగా వుండి భగవంతుడిని ఆస్వాదించాలంటే ఇదొక్కటే మార్గం మరో దిక్కు లేదు. ఈ ప్రత్యేక స్థితిని ఇలాగే సాధించగలం. ఆది గురువుపై నీ ఇష్టమే దీన్ని సిద్ధింపచేస్తుంది కానీ మరోలా కాదు.
నా అనుభవమే కరెక్టు అని నిరూపించే ప్రయత్నం, ఇతరులను ఖండించడం, ప్రయత్న పూర్వకంగా ఇతరులను సరిచేయడం ఇలాంటివి చేస్తే నీవు ఖాళీగా లేనట్లే కదా. ఖాళీ లేకపోతే నువ్వు భగవంతుడిగా నిలబడనట్లేగా.
అలాగే నీకు తెలిసిన నిజాన్ని ఖాళీగా ఆనందించటం అంటే :-
నీకు నిజం తెలుసు, ఇతరులు వేరేలాగా చెప్తున్నారు నువ్వు వాళ్ళని ఖండిస్తే, తప్పు చేస్తున్నారని కంగారు పడితే నువ్వు ఖాళీగా లేనట్లేగా నిజంగా నీకు నిజం తెలిస్తే, నిజం పవర్ తెలిస్తే, నిజం అనుభవం అయితే, ఆ నిజమే maintain అవుతుంది ఎప్పటికైనా అన్న విశ్వాసం వుంటే నువ్వు అలజడిలోకి

వెళ్ళవు, పెత్తనంలోకి వెళ్ళవు కదా, ఖాళీగా వుంటావు. అలా ఖాళీగా వున్న నీ నిజ ప్రభావం ఎదుటి వారిపై పడివారు నీకు ప్రేమగా లొంగిపోతారు. అలా నీ నిజం ద్వారా విజయాన్ని సాధించి నిజాన్ని ఆనందించాలి.

ఇలా మూడో దశలో కూడా

నీకు తెలిసిన నిజాన్ని ఇతరులకు అనుభవింపచేస్తూ | ఖాళీగా వుంటూ
నీకు తెలిసిన నిజాన్ని నువ్వు ఆనందిస్తూ

తిరిగి భగవంతుని ఆస్వాదించాలి.

ఇది మునుపు ఎవరూ చేయలేకపోయారు. గిరిధర్‌వాణిలోనే సక్సెస్

ఇలా నువ్వు 1) భగవంతుడిని ఆస్వాదిస్తూ
2) భగవంతుడిగా నిలబడుతూ
3) తిరిగి భగవంతుడిని ఆస్వాదిస్తూ

వీటి మొత్తంలో ఖాళీగా వుంటే.

నువ్వే భగవంతుడివి, నువ్వే ఖజానా, నువ్వే భగవంతుడి ఫ్రెండ్‌వి నువ్వే సమస్తమూ.

నువ్వే limited (friend) నువ్వే Unlimited (Lord) నువ్వే భగవంతుడి ఫ్రెండ్‌వి అనే limited రూపం limited ఎందుకన్నా నంటే ఎంత అనుభవించినా ఇంకా వుండేదే భగవంతుడు అంటే అనుభవం limited కదా అంటే అనుభవించే friend limited కదా.

నువ్వే Lord వి అంటే ఆ అనంతంగా, ఎంత అనుభవించినా ఇంకా మిగిలి వుండే భగవంతుడివి నువ్వే.

నువ్వే limited, నువ్వే unlimited.

సమస్తమూ నీలోనే వుంది. నువ్వు సమస్తములోనూ అంటక, అంటించుకోక వున్నావు.

ఈ రహస్యాన్ని త్రికరణ శుద్ధిగా విశ్వసించి ఒప్పుకో ఏ సందేహం లేకుండా ఒప్పుకో అదే ఇష్టపడం. మిగతాది దానంతట అదే జరుగుతుంది.

ఈ ఇష్టపడటమే కష్టం అది ఎలాగా?

అన్నది నువ్వు ఒకరోజు ట్రై చేయి ఎలాగో నేను చెప్తాను.



## మూడోవ రోజు

భగవంతుని ఆస్వాదించటం, భగవంతుడిగా నిలబడటం తిరిగి భగవంతుని ఆస్వాదించటంలో ముఖ్యమైన కష్టం, ఇష్టపడటం

"భగవంతుని ఇష్టపడటం"

అది ఎలా, ఎప్పుడు, ఎక్కడ ఇష్టపడాలో చెప్తాను.

"ఇష్టం" అనేది దానంతట అది ఏ కారణం లేకుండా కలిగితేనే ఫలం త్వరగా ఇప్పిస్తుంది.

కానీ ఏది ఇష్టమో, ఏది మోహమో, ఏది ఆశో తెలీకుండా దేన్నో ఒక దానిని ఇష్టం అనుకుని పక్కదోవ పట్టే కన్నా అసలు భగవంతుడి దృష్టిలో "ఇష్టం" అంటే అర్థం ఏమిటో తెలుసుకుని దాని ప్రకారం, ఇష్టాన్ని అలవరచు కోవటం మేలు కదా.

భగవంతుడి దృష్టిలో ఇష్టమంటే :-

ఇష్టమంటే భావమే ఎందుకంటే కనపడని భగవంతుడికి చేసేది భావమే ఇష్టమన్నా, ప్రేమ అన్నా సుమారుగా ఒక్కటే

ఇష్టము భావము కాబట్టి, ఎవరి భావానికి తగ్గట్లుగా ఇష్టం నిర్వచనం మారుతుంది. కాబట్టి నిర్వచనం (definition) లోకి వెళ్ళొద్దు. ఇష్టం అంటే ఎవరు ఎలాంటి definition తీసుకున్నా ఇష్టపడితే లక్షణాలు మాత్రం ఒకటే కదా!

ఇష్టపడితే, అదీ భగవంతుడిని ఇష్టపడితే, నిజంగా ఇష్టపడితే లక్షణాలు :-

ఇష్టపడిన వారి లక్షణాలు :-

వారు రిటర్న్ ఆశించరు. తిరిగి భగవంతుడిచేత ప్రేమింపబడాలని అనుకోరు. ప్రేమింపబడుతున్న వారిపట్ల ఏ విధమైన భావము రాదు. ప్రేమింపబడటమే లక్ష్యంగా పెట్టుకోరు.

ఎందుకంటే నిజమైన ఇష్టం, నిజమైన ప్రేమ మనం

ఇష్టపడిన వారిని ఇబ్బంది పెట్టాలని అనుకోదు. అంతే కాకుండా నిజమైన ఇష్టానికి లోకలాగ నమ్మకం వుంటుంది. ఎలాంటి నమ్మకం అంటే గుడ్డి నమ్మకం అది

మనం భగవంతుడిచేత ప్రేమింపబడుతున్నామా లేదా అన్నది దానికి కనబడదు. ప్రేమింపబడుతున్నాం అని నమ్ముతుంది. నమ్ముతున్నట్లు ప్రత్యేకంగా ఏమీ అనుకోదు కానీ ప్రేమింపబడాలి అన్న ఆత్రుత లేకపోతే ప్రేమింపబడుతున్నాము అన్ని నమ్మినట్లే కదా అర్థం.

నిజమైన ఇష్టం యొక్క మరోలక్షణం

నువ్వు నిజంగా ఇష్టపడిన వారి ప్రతి కదలిక, ప్రతి ఇష్టం, ప్రతి చేష్ట ప్రతిమాట నిన్ను దాటిపోదు. అంటే నీ గమనింపులోకి రాకుండా పోదు. నువ్వు ప్రత్యేకించి గమనించాల్సిన, గుర్తించాల్సిన, జ్ఞప్తిలో వుంచుకోవాల్సిన అవసరం లేదు. కళ్ళలో నిలుపుకోవాల్సిన అవసరం లేదు. అదే నిలిచిపోతుంది. అంటే నువ్వు భగవంతుడిని నిజంగా ఇష్టపడితే ఆయున ప్రతి కదలిక నీ గమనింపులోకి దానంతట అదే వస్తుంది.

భగవంతుడు నీ ధ్యాసలో తనంతట తనే నిలుస్తారు.

ఇష్టం నిన్ను ప్రయత్నంలో పడేయదు.

దేనినైనా, దేనికోసమైనా ప్రయత్నిస్తున్నావు అంటే నువ్వు ఇంకా పూర్తిగా ఇష్టపడలేదు అని

నిజమైన ఇష్టంలో భయము వుండదు. చనువు వుంటుంది. ఎలాంటి చనువు అంటే ఆ చనువులో ఇష్టపడినవారి గౌరవానికి ఏమాత్రం భంగం రానీయదు. అంటే నీ ప్రవర్తనకు హద్దుగా వుంటుంది ఇష్టం. ఎలాంటి అగౌరవకరమైన పనులు ఇష్టంలో జరగవు చనువులో జరగవు అంటే

నీ ఇష్టమే నీ ప్రవర్తనను కంట్రోల్ చేస్తోంది.

నీ కంట్రోలర్ నీ ఇష్టమే. భగవంతుడు కాదు అందుకే గిరిధర్‌వాణీలో భగవంతుడు కళ్ళాలను పట్టుకుని నడుపటం లేదు. పూర్వం కార్యర్థి అయి వచ్చినవారు, (అవతారాలు) వారి పని జరుపుకోవటానికి ఒకరిని ఎన్నుకుని పట్టుకుని నడిపించారు. కానీ గిరిధర్‌వాణీలో నీ ఇష్టమే నిన్ను నడిపిస్తుంది.

అలాగే నిజమైన ఇష్టము సాధనకు ఒప్పుకోదు. దానంతట అదే ఫలాన్ని ఇప్పిస్తుంది. నిజమైన ఇష్టము, ఇష్టపడిన వారిని ఎడబాయనీయదు, దూరాన్ని



ఒప్పుకోదు కాబట్టి ఇష్టపడిన వారిని తనలోనే నిలుపుకుంటుంది. ఇష్టపడిన భగవంతుడు తనలోనే వుంటే అన్వేషణ లేదుగా ప్రయాస లేదుగా అన్వేషణ నుంచీ నీకు స్వేచ్ఛ నిచ్చిందిగా.

అదే ఇష్టం నీ ప్రవర్తనను కంట్రోల్ చేస్తోంది.

అదే ఇష్టం నీకు స్వేచ్ఛనిస్తోంది.

రెండు కాంట్రాక్ట్ పనులు చేస్తోంది.

ఇష్టం పూర్తిగా ఇష్టపడిన వారి లక్షణాలనే స్వీకరించాలి అనుకుంటుంది. అంటే తన లక్షణాలు వదిలేసి, ఇష్టపడిన వారి లక్షణాలు స్వీకరిస్తుంది. తెలియకుండానే క్రమేణా ఈ లక్షణాలు వదిలి ఆ లక్షణాలు స్వీకరింపచేస్తుంది. అదిగా మార్చేస్తుంది. ఇష్టంలో నీ జీవలక్షణాలు క్రమేణా వదిలిపోబడి భగవంతుడి లక్షణాలు రూపాన్ని ధరిస్తూ స్వస్వరూపం అయిపోతావు.

ఇష్టం నీకు స్వస్వరూపాన్ని ప్రాప్తింపచేస్తుంది.

అంటే భగవంతుడి బిడ్డవి భగవంతుడిలా వుండాలి కదా అది పొందింప చేస్తుంది.

ఇష్టం ఒకటి ఏమిటి అన్నీ చేస్తుంది ఇష్టం చేయలేనిది లేదు.

నువ్వు పూర్తిగా భగవంతుడివై, భగవంతుడిలోకి వెళ్ళి నువ్వు లేకుండా ఏదో అయిపోకుండా కాపాడుతుంది

నీ ఇష్టం. ఎందుకంటే నీ ఇష్టం నిన్ను, నువ్వు ఇష్టపడిన వారిని ఇద్దరినీ వుంచుతూ ఆనందించాలని కదా అనుకుంటుంది. అలా నీ ఇష్టం నిన్ను వుంచుతుంది.

నీ ఉనికిని, నీ existance కాపాడేది ఇష్టము. నువ్వు సదా exist అయ్యేది, నీ ఇష్టం వల్లే. లేకపోతే ఊపిరి వున్నంత వరకే exist అయ్యేది. నీ existance నీ ఇష్టం వల్లే సాధ్యం. లేదంటే భగవంతుడిగా నిలబడి శూన్యం అవుతావు అంటే నువ్వే లేకుండా భగవంతుడిగా వుంటావు నువ్వు కరిగిపోతావు. కానీ నువ్వు భగవంతుడిని ఇష్టపడితే ఆయునతో వుండాలి అన్న దాని వల్ల కరిగిపోవు. ఎప్పటికీ ఏమీ అవ్వవు నిత్యమూ జీవిస్తావు.

నీ ఇష్టం నిన్ను ఎలా exist చేస్తోందో, నీ భగవంతుడినీ సదా చైతన్యవంతం చేస్తుంది.

ఎందుకంటే నీ ఇష్టం నీతో పాటు నువ్వు ఇష్టపడిన వారినీ సదా జీవింపచేస్తుంది. ఇద్దరూ చిరస్థాయిగా నిలిచి వుండేలా చేస్తుంది నీ ఇష్టం.

ఇష్టపడే వారి లక్షణాలు, ఇష్టం యొక్క గొప్పతనం ఇష్టం యొక్క తీరు చెప్పారు కదా అసలు ఇష్టం అంటే ఏమిటి మీ నిర్వచనం ఏంటి అనడిగితే

అసలు రహస్యం:-

ఇష్టం అంటే నావల్ల నీలో పుట్టే ఫీలింగ్

నేను నిన్ను ప్రేమించటం వల్ల నీలో పుట్టే ఫీలింగ్.

నేను నీలో పుట్టించిన ఇష్టమైతేనే నీచేత ఈ పనులు చేయించేది. ఇంత result ఇచ్చేది. నువ్వు పెంచుకున్న ఇష్టం ఇంత దూరం ఎక్కడ నిలుస్తుంది.

మరి నీలో నేను ఇష్టాన్ని ఎందుకు పుట్టిస్తానంటే నేను నిన్ను ప్రేమించి, తిరిగి నీచేత ప్రేమించబడటం కోసం నీలో ఇష్టాన్ని పుట్టిస్తాను.

అంటే నీలో నాపట్ల ఇష్టం పుట్టాలంటే నువ్వు నాచేత ఇష్టపడాలి. ప్రేమించబడాలి దానికి కొన్ని అర్హతలు కావాలి. నాచేత అంటే భగవంతుడి చేత ప్రేమించబడటం ఎలాగో రేపు చెప్తాను.

మీరు భగవంతుని ఆస్వాదిస్తూ, భగవంతుడిగా నిలుస్తూ, తిరిగి భగవంతుని ఆస్వాదించాలంటే, మీరు సదా exist అవ్వాలంటే, మీరు ఇష్టపడిన వారు సదా మీతో వుండాలంటే మీకు నా పట్ల "ఇష్టం" పుట్టడం main కదా.

అది నేను పుట్టిస్తేనే పుడుతుంది కదా. అది పుట్టించాలంటే నాచేత ప్రేమించబడాలికదా.

అది ఎలాగో రేపు చెప్తాను.

ప్రతి ఒక్కరూ రండి వినడానికి

భగవంతుడి చేత ప్రేమించబడటం ఎలాగో చెప్తాను. కాబట్టి చలనం వున్నవారికి, లేనివారికి కూడా చెప్తున్నాను. ఇన్నాళ్ళు నన్ను ప్రశ్నిస్తున్న మీకు సమాధానం కావాలంటే రేపు వచ్చి వినండి.



## నాల్గవ రోజు

భగవంతుడిచేత ప్రేమించబడటం ఎలా?

ప్రతిదీ నువ్వు భగవంతుడిని ఇష్టపడటం మీద ఆధారపడి వుంది అని తెలుసుకున్నాము.

ఆ ఇష్టం భగవంతుడే నీలో పుట్టిస్తారు.

ఎప్పుడంటే ఆయన నిన్ను ప్రేమిస్తేనే, తిరిగి నీచేత ప్రేమించబడటానికోసం నీలో ఆయనపట్ల ఇష్టాన్ని పుట్టిస్తాడు.

కాబట్టి భగవంతుడి చేత ప్రేమించబడటం ఎలాగో తెలుసుకోవాలి.

<u>భగవంతుడిచేత ప్రేమించబడాలంటే :-</u>

1. భగవంతుడు సర్వజ్ఞుడు ఆయన నిన్ను చూడగానే నీ చార్ట్ అంతా అంటే నీ తప్పొప్పులు మొత్తం తెలుస్తాయి.

   మరి నీ తప్పులు తెలుస్తూ వుంటే, కనిపిస్తూ వుంటే ఆయనకు నీపైన ప్రేమ ఎలా పుడుతుంది.

   అలాగని తప్పులు చేయకుండా బతకాలంటే, అదే జీవిత ధ్యేయం అయిపోతుంది. భగవంతుడుని పక్కన పెట్టేస్తాం.

   అలాగని తప్పులు చేయమనీ కాదు, చేయవద్దు అనీ కాదు.

   దానికి చిట్కా:-

   <u>నువ్వు నీ తోటి వారి గుణగణాలు, తప్పొప్పులు ఎంచకుండా వుండు. అలా నువ్వు ఇతరుల తప్పుఒప్పులను పట్టించుకోకుండా వుంటే నిన్ను భగవంతుడు అలాగే చూస్తాడు.</u> నీ తప్పొప్పులను పట్టించుకోడు. కాబట్టి నువ్వు ఇతరులను తప్పుపడుతూ, నీకేదో తెలుసునని వారిని సరిదిద్దడానికి వెళ్ళకు అప్పుడు భగవంతుడూ నిన్ను సరిదిద్దేసని కాకుండా, <u>నిన్ను ప్రేమించే పిలుని ఏర్పర్చుకుంటాడు.</u>

   మరి నా తప్పులు ఎవరు సరిచేస్తారు అంటే, భగవంతుడే నిన్ను ప్రేమిస్తున్నప్పుడు ఆ ప్రేమే నిన్ను కడిగిన ముత్యంలా వుంచుతుంది.

2. భగవంతుడు నిన్ను ప్రేమించాలంటే నీ మనసులోనో, బుద్ధిలోనో, హృదయంలోనో, ఎరుకలోనో, స్పృహలోనో ఎక్కడో కనీసం పిసరంతైనా ఖాళీ వుంటేనే కదా ఆ ఖాళీ భగవంతుడు, ప్రేమ నిలవటానికి. నీ మనసు నీ స్వ విషయంలో ఇరుక్కుని వుంటోంది. బుద్ధి ఇతరుల విషయాలలో ఇరుక్కుని వుంటోంది. హృదయం మనసు, బుద్ధి పనుల వలన కలుగుతున్న సుఖదుఃఖాలు అనుభవించే దానిలో ఇరుక్కుని వుంది. స్పృహ, ఎరుక చాలా మందికి జాగృతావస్థలో వుండదు. వున్నా భగవంతుని అన్వేషణలో ఇరుక్కుని వుంటుంది. ఏది ఖాళీగా వుందని? ఏదీ ఖాళీ లేదు. మరి ఎక్కడ ప్రేమని నిలపాలి? భగవంతుడు నిలవాలి? కాబట్టి ఖాళీని ఎక్కడో ఒకచోట maintain చేసుకో దానికి చిట్కా :-
3. నిన్ను నువ్వు భగవంతుడిగా గుర్తించి, ఒప్పుకో. నీ విషయం నీదైన భగవత్ తత్వానికి అప్పగించుకో. నీ మనసు relax అయి ఖాళీగా వుంటుంది.
4. అందరికీ ఆధారం భగవంతుడు. ఇతరులకూ భగవంతుడే ఆధారం అని గుర్తెరిగితే, అందరికీ యజమాని భగవంతుడే అని ఒప్పుకుంటే ఇతరుల విషయాలలో జోక్యం రాదు. అది లేకపోతే బుద్ధి calm అయి ఖాళీ అవుతుంది. మనసు, బుద్ధి ఖాళీ అయితే calm అయితే automatic గా హృదయానికి స్పందనలు లేక ఖాళీగా వుంటుంది.
5. భగవంతుడే నువ్వు అని ఒప్పుకుంటే, గిరిధర్‌వాణిని ఆది గురువుగా స్వీకరిస్తే నీ అన్వేషణ ఆగిపోయి ఎరుక, స్పృహ కూడా ఖాళీ అయిపోయి వుంటాయి. వీటిలో ఏ ఒక్కటి ఖాళీగా వున్నా ok. అన్నీ ఖాళీగా వుంటే పని వెంటనే అయిపోతుంది.
6. భగవంతుడు సర్వజ్ఞుడు ఆయన అన్ని పనులకీ అర్థం వుంటుంది కదా. అది తెలిసీ భగవంతుడు ప్రతీ పనినీ తప్పు పట్టడం, ప్రశ్నించడం చేస్తే భగవంతుడుకి నీపై ప్రేమ ఎలా పుడుతుంది? ఎందుకు చేసావు? ఎలా చేసావు? ఇలాంటి ప్రశ్నలు విసరకూడదు. వారిని ఎందుకు దగ్గర తీసావు? వీరిని ఎందుకు తీయలేదు? నేనేంటి? నా సంగతేంటి? నన్నెందుకు నిర్లక్ష్యం



చేస్తున్నావు? ఇలా అడిగితే భగవంతుడికి నీ మీద మనసు అవ్వదు అంటే ప్రేమ రాదు. ఎందుకు అంటే భగవంతుడు అనుక్షణం నీ మేలు కోరే చేస్తారు కదా. మరి ఆ చేతను ఎందుకు ఆక్షేపించటం. నీకు ప్రతిది చెప్పి చెయ్యాలా? చెప్తే నీకే మేలు కాదని చెప్పట్లేదేమో భగవంతుడు సర్వజ్ఞుడని నీకు తెలుసుకదా. నువ్వే అలా కీర్తిస్తావు. వర్ణిస్తావు కానీ ప్రశ్నిస్తావు. అప్పుడు భగవంతుడికి నీ చేష్ట విసుగుగా వుండదా? ప్రేమ ఎలా వస్తుంది? కాబట్టి భగవంతుడు సర్వజ్ఞుడని విశ్వసించి ఆయనను ప్రశ్నించటం మానేస్తే భగవంతుడి చేత ప్రేమించబడతావు. భగవంతుడు సర్వాధికారి ఆయన నిన్ను చూడటం, చూడకపోవటం అన్నది ఆయన ఇష్టం. నిన్ను ఉద్ధరించడం, పోకపోవటం ఆయన ఇష్టం అని నీకు అర్థమవుతోందా? అయితే నువ్వు హాలంలోకి వెళ్ళవుగా తీవ్రమైన తపస్సు, విపరీతమైన ధ్యానం, యోగం, సన్యసించటం, ఇలాంటి మొండి పనులు ఎందుకు చేస్తారు. భగవంతుడు చూసి తీరాలని మొండి పట్టుదల, హఠ యోగం ఏంటి? భగవంతుడిని black mail చేస్తారా? అంటే ఆయనని ఏదో ఒకటి చేసి నువ్వు ఏదో పొందేస్తావా?
7. భగవంతుడు సర్వాధికారి ఆయనకు ఇష్టమైతేనే మన ఉద్ధరింపు అన్న నిజం ఒప్పుకోక, భగవంతుడినే మాయ చేయాలనుకునే వారిపై భగవంతుడికి ఎందుకు ప్రేమ పుడుతుంది.
భగవంతుడుచే ప్రేమించబడాలంటే భగవంతుడు సర్వాధికారి అని గుర్తించి మొండి ప్రయత్నం, సాధన వదిలేయి. సాధిస్తే అందేవాడు కాదు భగవంతుడు అందుకే నీకు భగవంతుడు చిక్కడు దొరకడు అని అర్థమయ్యారు. కానీ ఆయన సాధిస్తే దొరికేవాడు కాదు. ఆయన అంతట ఆయన ఇష్టపూర్వకంగా దొరకాలి అని గుర్తిస్తే ఆయనే దొరుకుతాడు నీకు.
8. భగవంతుడు, భగవంతుడూ అని ఎదురు చూసి ఆయన నీకు ఎదురైనప్పుడు నీవు ఆస్వాదించటం లేదు. నీ దృష్టిలో భగవంతుడంటే విశ్వరూపదర్శనమో, వెలుగో, ఏదో పెద్ద ధ్వనితో ఏదో ఆకారంలోనో కనిపిస్తారని అనుకొని

అపోహాలో వుంటాడు. కానీ భగవంతుడు అతి సహజంగా, సాదా సీదాగా కనిపిస్తారు. భగవంతుడు ఎదురైతే ఒప్పుకోలేని నీపై భగవంతుడికి ఎలా ప్రేమ పుడుతుంది. భగవంతుడు అని వెటకారం చేస్తున్నావు. నోటితో నవ్వి నొసలుతో వెక్కిరించినట్లు, నోటితో భగవంతుడు అంటూ వెటకారం చేస్తున్నావు.

భగవంతుడు సహజంగా వుంటాడు. ఆయన రాకను గుర్తెరిగి ఆనందించి ఆస్వాదించు, ఆయన సహజత్వాన్ని గుర్తించి స్వీకరించు ఆయనతో ప్రేమించబడతావు.

9. భగవంతుడు రాగానే అన్నీ వదిలి ఆయనతో వుండు ప్రేమించబడతావు భగవంతుడు కనిపిస్తే అన్నీ వదిలేస్తానని మాటలు చెప్తావు. తీరా వచ్చేసరికి భగవంతుడినైనా, చీపుర కట్టలా మూల పెట్టి నీ సంసారపు పనులలో వుంటావు. నీ ఆనందంలో వుంటావు. ముందీ పనిచేయి అని భగవంతుడితో పని చేయిస్తూ వుంటావు. పై పెచ్చు "నువ్వే సేవకుడివి" అని చెప్పుకుంటావుగా దేవా అంటారు. అంతటి భగవంతుడు నీ సేవ చేయటానికి, నీతో మాటలు పడటానికా వుంది. సేవ అంటే ఆయనతో నీ మలినాన్ని కడిగించుకో, ఆయన ప్రకాశాన్ని నీలో నిలుపుకో అంతే కానీ దేవా నువ్వు దిగు సీటులో నేకూర్చుంటూ నన్నూ సీటులో కూర్చోబెట్టు ఇలా బేరసారాలు చేయకు. భగవంతుడు కనిపించగానే అన్నీ వదిలేసి ఆయనతో వుండటానికి సిద్ధపడు చాలు భగవంతుడు నీకు ఫ్లాట్ అవటానికి.

10. భగవంతుడి కోసం అలంకరించుకుని ఎదురు చూడు ఆయన గొప్పవాడనీ, వున్నాడని, తప్పక వస్తాడని ఎదురు చూడు, పిలువు, ఎదురు చూడు, పిలువు పిలుస్తూనే వుండు కనీసం అలంకరించుకోక పోయినా ఎదురు చూడు ఆయన వచ్చి అలంకరించుకోని ఆనందిస్తారు. భగవంతుడు రాడని, లేడని, నువ్వు తయారై ఎదురు చూస్తోంది భగవంతుడు కోసమేనా అని, నువ్వే భగవంతుడివి కదా ఎవరి కోసం ఎదురు చూస్తావు. అని ఎవరు ప్రశ్నించినా, గేలి చేసినా, నీ మనసు అడిగినా సరే ఉన్నాడని ఎదురు చూసి, పిలిచి, వుండు భగవంతుడు



అలాంటివారిని తప్పక ప్రేమిస్తాడు.

భగవంతుడికి నువ్వు వస్తే ఇలా చేస్తా, నేను నిన్ను ఇలా ప్రేమిస్తా, అలా పూజిస్తా అని చెప్తే అది నిరూపించుకోగల్గాలి. అంతటి ప్రేమనీకు వుండాలి. అందుకే బాబా నీకు నేను ఇలా చేస్తా, అలా చేస్తా అనే ముందు తప్పక చేయాలని సంకల్పించుకో. లేదా ఇలా చేస్తా అనే బదులు నువ్వు ఇలా చేసావు. అలా చేసావు అని స్తుతించు. బాబా సంతోషించి ప్రేమిస్తారు.

11. నేను ఇలా చేస్తాను అంటే తప్పక నిలబడి అలా చేసి చూపించు అప్పుడు బాబా నిన్ను తప్ప ఎవరినీ ప్రేమించలేనంతగా నిన్ను ప్రేమిస్తారు.

భగవంతుడి చేత ప్రేమించబడాలంటే ఈ లక్షణాలు వుండాలి. ఇలా వుంటే భగవంతుడు నిన్ను ప్రేమిస్తారు. తిరిగి నీచేత ప్రేమించబడటానికి నీలో ఆయనపట్ల ఇష్టాన్ని పుట్టిస్తారు అప్పుడు ఆయన పుట్టించిన ఇష్టం నిన్ను ఆయనలో, ఆయనను నీలో నిలుపుతుంది.

సమస్త సృష్టికీ ఇదే అసలు భగవంతుడి సమాధానం, ఎందుకంటే,
అందరూ భగవంతుడిని ప్రేమించాలని, భగవంతుడిచేత
ప్రేమించబడాలని కోరుకుంటున్నారు అది ఇలా జరుగుతుంది అన్నది
సమాధానం.

Main Note :

భగవంతుడు పుట్టించిన ప్రేమ నీలో సదా నిలుస్తుంది. నీ అంతట నువ్వు ప్రేమిస్తే ఆ ప్రేమ ఇవాళ పొంగుతుంది, రేపు తగ్గుతుంది, ఎల్లుండి చల్లారుతుంది నాలుగో రోజుకి నువ్వెవరు అంటావు.

కాబట్టి భగవంతుడే నీలో ప్రేమ పుట్టించాలంటే ముందు నువ్వు భగవంతుడితో ప్రేమించబడాలి. ప్రేమించబడాలంటే పైన చెప్పినట్లు మెలగాలి.

## ఆశీర్వాదము - ఐదవ రోజు

కరుణామయుడైన గిరిధర్‌వాణి నుండీ ఆశీర్వాదము పొందుట అతి సహజము. ఆ ఆశీర్వాదాన్ని నిలుపుకొనుటలో కూడా మర్మము కలదు.

1. భగవంతుడు ఆశీర్వాదం ఇచ్చాడు అని అనగానే జీవి స్పందించే తీరు :- నేనేమి చేసానని ఆశీర్వాదం ఇచ్చారు? అనో నేను ఫలానా అప్పుడు చేసాను కాబట్టి ఆశీర్వాదం లభించినది అనో ఆశీర్వాదానికి తను ఎలా సంపాదించుకున్నదీ బేరీజు వేసుకుంటుంది. కానీ భగవంతుడు తన ఇష్టం మేరకు తను ఇచ్చారు. ఆశీర్వాదం భగవంతుడు ఇస్తే వచ్చేది కానీ మనం కృషి చేసి సాధిస్తే వచ్చేది కాదు అన్న నిజాన్ని జీవి గుర్తించదు. దానితో భగవంతుడి గొప్పతనాన్ని గుర్తించనట్లు కదా? కాబట్టి భగవంతుడు ఇవ్వాలి అనుకుంటే వచ్చేది కాని పొందితే వచ్చేది కాదు అన్న నిజం సదా గుర్తు వుండి ప్రవర్తిస్తే, ఆశీర్వాదం సత్వరమే ఆస్వాదనకు వస్తుంది.
2. భగవంతుడిచే ఆశీర్వదించబడ్డాను అని తోటి వారితో చెప్పి నిరూపించుకోవటం చేయరాదు. తోటివారు అవునంటే సంబర పడటం, కాదంటే నమ్మించే ప్రయత్నం చేయడం వల్ల, నీకు భగవంతుడి ఒప్పుదల, ఆశీర్వాదం కంటే ఎదుటివారి ఒప్పుదలే ముఖ్యమైనట్లు కదా! భగవంతుడిని పూర్తిగా నమ్మనట్లు కదా. ఒక స్త్రీని చూసి ఒక చిన్నపిల్లవాడు నువ్వు పురుషుడివి అన్నంత మాత్రాన స్త్రీ కంగారు పడి నేను స్త్రీనే అని నిరూపించుకోవడానికి బయలు దేరుతుందా? బయలు దేరదు. ఎందుకంటే తను స్త్రీని అని తనకు పూర్తి నమ్మకం. ఆ నమ్మకానికి ఇంకొకరి నమ్మకంతో పనిలేదు, ఇంకొకడి ఒప్పుదలతో పనిలేదు. నీకు నీ భగవంతుడిపై అలాంటి నమ్మకం వుండాలి. వున్నప్పుడు నీ ఆశీర్వాదాన్ని ఎదుటివారు ఒప్పుకుంటే నువ్వు ఒప్పుకోవడం, లేదంటే లేదన్నట్లుగా అనుకోవటం లాంటివి చేయువు కదా. అప్పుడు నీ ఆశీర్వాదాన్ని ఆస్వాదించటానికి నీ అపనమ్మకం అడ్డుకాదు. ఎడతెగక ఆశీర్వాదాన్ని ఆస్వాదించవచ్చు.



3. భగవంతుడి ఆశీర్వాదం వల్ల మనకు వెనువెంటనే శాంతి లభిస్తుంది. మనసు ఆహ్లాదంగా, బుద్ధి స్థిమితంగా, చిత్తం స్థిరంగా, హృదయం నిర్మలంగా, ఎరుక ఆస్వాదనలో, స్పృహ ఆస్వాదింపచేస్తూ వుంటాయి. దీని వల్ల ఆనందమే ఆనందం. శాంతే శాంతి ఒకలాంటి relax అనుభవంలోకి వస్తుంది. చేయటానికి ఏమిలేనపుడు ఖాళీ అనిపిస్తుంది అయితే ఆ ఖాళీలో relax లో భగవంతుడిని ఆస్వాదించడం మానేస్తే, క్రమేణా అహంకారం, నిర్లక్ష్యం వస్తాయి. ఏదో వచ్చేసింది అన్న భావనలో వచ్చిన relax వల్ల ఆస్వాదించడం కూడా బరువుగా అనిపిస్తుంది. ఎంత ఘోరమో కదా అది అంటే relax మనల్ని భ్రమలో పడేస్తుంది. అందువల్ల relaxలో ఖాళీలో relax గా ఖాళీగా వుంటూ భగవంతుడిని ఆస్వాదించటం మానవద్దు ఎప్పుడూ సదా నీ ఆయుష్షు వున్నంత వరకూ నీ గురువు, నీ దైవము అయిన గిరిధర్‌వాణీని ఆస్వాదిస్తూనే వుండాలి.
4. మనం ఆశీర్వదించబడినట్లు మనకు అనిపించగానే, కనిపించగానే మనం ఎదుటి మనిషికి సలహాలు ఇవ్వటం, సరిదిద్దటం ప్రారంభిస్తాము. "ఇలా వుండు, నేనూ అలావుండే పొందాను" "ఇలా వుండకూడదు, అందుకే నీకు ఆశీర్వాదం రావట్లేదు" ఇలాంటి మాటలు మాట్లాడతాము. అయితే భగవంతుడు ఇవ్వాలి అనుకోవడం వల్లే ఆశీర్వాదం వచ్చింది కానీ మనమూ, మన సాధన వల్ల కాదు అన్న నగ్న సత్యాన్ని మరిచిపోతాము అప్పుడు ఆ మరుపులో నీకు గొప్పదాన్ని అన్న అహంకారంలో ఎదుటి వారి తప్పులు మాత్రమే కనిపిస్తాయి నీకు భగవంతుడు మనలో కూడా తప్పుఒప్పులు ఎంచితే మనకు ఆశీర్వాదం వచ్చి వుండేది కాదని సదా గుర్తుంచుకోవాలి. అప్పుడు నువ్వు ఎదుటి వారికి సలహాలు ఇస్తూ నీ ఆశీర్వాదాన్ని ఆస్వాదించటం మరిచిపోకు.
5. ఆశీర్వాదం పొందిన మనం చేసే ప్రార్థన కూడా సరియైనది వుండాలి. "బాబా, నన్ను ఇష్టపడవా, నన్ను నీ బిడ్డగా స్వీకరించవా, నన్ను ప్రేమించవా, నన్ను కరుణించవా ఇలా నువ్వు ప్రార్థిస్తే దాని అర్థం ఎలా వస్తుందో తెలుసా? నిన్ను ఇంకా బాబా స్వీకరించనట్లు ఒప్పుకోనట్లు, ప్రేమించనట్లు కదా!

మరి నీకు ఒప్పుకోకుండానే ఆశీర్వాదం ఇచ్చారా! ఆశీర్వాదం ఇచ్చారు అంటేనే నిన్ను తన బిడ్డగా ఒప్పుకుని, ప్రేమించి నట్లే కదా. అంటే నీ ప్రార్థన నీచేత నీ ఆశీర్వాదాన్ని ఒప్పుకోనివట్లేదు. మరి ఎలా ప్రార్థించాలి? నీ సమస్త విషయాలు భగవంతుడు చూస్తుండబట్టే నీకు ఆశీర్వాదం లభించింది. కాబట్టి ఇంకా నువ్వు భగవంతుడికి అప్పచెప్పుకోవాల్సినవి, ప్రార్థించుకోవాల్సినవి లేవు. అయితే ప్రార్థనే నిన్ను, నీ భగవంతుడితో అనుసంధానం చేస్తుంది. కాబట్టి ప్రార్థించాల్సిందే. ఎలా ప్రార్థిస్తావు అంటే ("బాబా నా జీవితం నాకు ఉన్నది నిన్ను ప్రేమించటానికే, నిన్ను ఇష్టపడానికే అని గుర్తించాను. ఆ గుర్తు నాకు సదా వుండేలా అనుగ్రహించండి. మీపై ఆ ప్రేమను, ఇష్టాన్ని కూడా మీరే నాలో పుట్టించి సదా నిలపాలి" అని ప్రార్థించు.)

ఇది తప్ప నువ్వు భగవంతుడిని అడగవలసింది లేదంటే లేదు.

6. ఎప్పుడైనా ఆశీర్వాదం ఆస్వాదనలో తేడా వచ్చి నీకు ఆందోళనగా అలజడిగా వుంటే ఏదో తప్పు చేసాను అన్న భావనలో వుండి, తప్పును వెతుక్కుంటూ, సరిచేసుకుంటూ వుండకు. పశ్చాత్తాపడి time waste చేయకు. ఏదో పొరపాటు జరిగింది అని తెలిగానే వెంటనే ఆ నిమిషాన్ని అక్కడే ఆపి, మొదలుకు వెళ్ళు అంటే బాబా ఆశీర్వాదాన్ని గుర్తు తెచ్చుకో. కొత్తగా మరోసారి దాన్ని స్వీకరించు. బాబా ప్రేమతో ఇచ్చారు కానీ నేను సాధించుకున్నది కాదు అన్న కృతజ్ఞతతో నిండిపో ఆ ఆనందంతో ఇందాక ఆపిన క్షణాన్ని తిరిగి మొదలు పెట్టు. ఎందుకంటే నువ్వు భగవంతుడి చేయి వదిలి పెట్టి ముందుకు వెళ్ళిపోయి, ఎప్పుడో ఆ విషయాన్ని గుర్తించి అక్కడ వెతుక్కుంటే లాభం లేదు. నువ్వు వదిలేయగానే ఆయన మొదటికి వెళ్ళి నిలబడతారు. కాబట్టి నువ్వు తిరిగి మొదటికి వెళ్తేనే ఆయన నీకు లభిస్తారు. మొదటికి వెళ్ళినంత మాత్రానా తిరిగి మొదటి నుంచీ ప్రయాణం అనుకోకు. మొదటికి వెళ్ళి ఆయన చేయి తిరిగి పట్టుకుంటే, ఎక్కడ ఆగిందో అక్కడ నుంచీ ప్రయాణం సాగుతుంది.

Giridharvani అంటే The Start



7. భగవంతుడి చేత ఆశీర్వదించబడినట్లు నీకు నీ గురువు, నీ దైవం అయిన నీ భగవంతుడు చెప్తేనే తెలిసింది కదా. ఆ ఆశీర్వాదాన్ని నువ్వు పూర్తిగా ఎరిగి, పూర్తి స్థాయిలో ఆనందించాలంటే అది నీ స్పృహవల్లే. కాబట్టి నీ స్పృహని పదునుగా దూసుకు పోయేలా చేసుకోవాలి. దానికి మార్గము ఇష్టము. నువ్వు నీ భగవంతుడిని ఒకే రూప నామాలతో ఇష్టపడుతూ ప్రేమిస్తేనే ఆ ఇష్టమే స్పృహను పదును చేస్తుంది. ఆ ఇష్టమే నీ స్పృహకు మార్గము అవుతుంది. ఆ ఇష్టమే నా స్పృహకు మార్గదర్శి అవుతుంది బహురూపాలు, బహునామాలను ఆశ్రయిస్తే అవి నీ భగవంతుడివే అయినా సరే, నీ ఇష్టం విభజించబడి, నీ స్పృహను షార్పు చేయలేదు. కాబట్టి ఒకే రూప, నామాలతో నీ భగవంతుడిని ఇష్టపడుతూ వుంటే ఆ ఇష్టమే నిన్ను దిక్కులు చూడనీయక, నీ దిక్కైనా నీ దైవాన్ని చేర్చి ఆశీర్వాదాన్ని సఫలం చేస్తుంది. ఇది నీకు తెలిసినట్లు వున్నా నువ్వు చేయట్లేదు దీన్ని. అందుకే నీకు ఆ వెలితి. కాబట్టి ఈ మర్మాన్ని తక్షణమే ఆచరించు.

ఆశీర్వాదం, ఆశీర్వాదం అని తెగ వాడుతున్నాం. మాటను అసలు ఆశీర్వాదం అంటే అర్థం తెలుసా?

ఆశీర్వాదం అంటే continuous connection with lord.

అంటే భగవంతుడితో సదా కలిసి వుండే సంబంధం.

మనం పొందాల్సింది అది. భగవంతుడితో సదా సంబంధాన్ని కలిగి వుంటే ఆ సంబంధమే మనల్ని నడిపిస్తుంది. నడవాల్సిన పనినీ తోపిస్తుంది.

భగవంతుడితో సంబంధం కలిగి వుండి మనం భూమిపై వున్నా, పరంధామంలో వున్నా భగవంతుడితో వున్నట్లే కదా!

ఇహ, పరాలు సాధించటం అంటే అదేకదా. శరీరం వదిలాకా బాబాలో కలవటం అప్పుడు పరంధామంలో వుండటం, ఇలాంటివి ఆశీర్వాదాలు అనబడతాయి? పై నిర్వచనం తెలిసాక, మోక్షాన్ని, ముక్తిని ఆశీర్వాదం అనగల్గుతామా! ఆశీర్వాదం అంటేనే continuous connection కాబట్టి దానికి break రాకుండా వుండే మర్మాలు చెప్పడం జరిగింది.

## క్షమ, కృప - ఆరవ రోజు

పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్‌వాణీ, ఆదిగురు గిరిధర్‌వాణీకి జై! భగవంతుడి చేత ప్రేమించబడటానికి, ఇష్టపడానికి అడ్డుపడే లొసుగుల గురించి చెప్పినప్పటి నుంచీ ప్రతి ఒక్కరూ కూడా తమ లొసుగులను గుర్తెరిగారు. అయితే అప్పటి నుంచీ తప్పు చేశామనే అపరాధ భావము దుఃఖంలోకి తీసుకువెళ్తోంది.

ఆ దుఃఖం ఎక్కువై మరో లొసుగులోకి తీసుకువెళ్తోంది. "నువ్వే భగవంతుడివి" అని ఇచ్చిన ఆశీర్వాదాన్ని నిలవకుండా అడ్డు వస్తోంది నీ అపరాధ భావం. నిన్ను inferior గా నీకు చూపిస్తోంది. కాబట్టి

తప్పు అంటే ఏమిటో తెలుసుకోవాలి.

పశ్చాత్తాపం అంటే ఎలా వుండాలి?

తెలిసి చేసినా, తెలియకచేసిన పొరపాటు పొరపాటే. అయితే భగవంతుడు మనకు మన పొరపాటు తెలియచేసారంటే దాని అర్థం క్షమింపబడినట్లే. మనలను క్షమించారు కాబట్టే మన తప్పు మనకు చెప్పారు. దానిని సరిచేసుకోవటం కూడా చెప్తున్నారంటే పూర్తి మర్మాన్ని చెప్తున్నారంటే భగవంతుడి చేత క్షమించబడినట్లూ, అలాగే వారి కృపకు పాత్రులైనట్లు కదా.

మరి భగవంతుడు మన తప్పును మనకు తెలియచేసినప్పుడు దానిని వెంటనే ఒప్పుకోవాలి. ఒప్పుకుని కూడా ఇలా వుంది కాబట్టి నేను తప్పుచేసాను. అన్న కారణాలు, నెపాలు చూసుకుని దుఃఖించకుండా వుండాలి. కారణాలు, నెపాలు చూపితే భగవంతుడి క్షమకు కృపకు పాత్రులు అవ్వలేరుకదా.

కాబట్టే భగవంతుడు మన తప్పులను ఇన్ని రోజులుగా మనకు తెలియచెప్తున్నప్పుడు దానిని స్వీకరించాల్సిన

విధానం :-

1. మన తప్పులను మనం ఒప్పుకున్నప్పుడు మనం భగవంతుడి క్షమకు పాత్రులము అవుతున్నాము.
2. మన తప్పుమనకు చెప్పినప్పుడు దానిని వెనువెంటనే స్వీకరించగల్గాము అంటే మనం భగవంతుడిని విశ్వసించినట్లేకదా. ఎందుకంటే ఎదుటివారి మీద విశ్వాసము వుంది అని ఎలా నిరూపించుకుంటాం వారు చెప్పినది



నెగిటివ్ అయినా, పాజిటివ్ అయినా స్వీకరించడం వల్ల కదా. కాబట్టి ఏమి సందేహించకుండా తప్పు స్వీకరించ గల్గాము అంటే మనము విశ్వసించినట్లే.

3. మన తప్పు మనకు చెప్పినప్పుడు మనము దుఃఖపడకుండా వున్నాము. దుఃఖపడకుండా స్వీకరించాము అంటే దాని అర్థం మనకు అహంకారము లేనట్లే. తప్పు చెప్పినప్పుడు ఇది ఇందుకు కదా అనో, ఎలా తప్పు అని వాదించకుండా స్వీకరించాము అంటే అహంకారము లేనట్లే.

   ఎందుకు అంటే తప్పు చెపితే దుఃఖించేది "నన్నునన్నారని", నేను ఇలా చేసానేంటి అన్నది "నేనే" ని కదా, అంటే దుఃఖించేది అహమే కదా.

   అహంకారమంటే ఏదో పొగరుగా, ఎవరికీ లొంగకుండా వుండే స్వభావమే కాదు. అహంకారమంటే మాటమాటకీ నీకు వచ్చే దుఃఖం. మాటపడలేని ఫీలింగ్ అహంకారంలోకి వస్తుంది. మాటపడలేని fealing దుఃఖం ఖచ్చితంగా అహంకారమే కదా.

   కాబట్టి ఇన్ని రోజులు నేను నీకు చెప్పిన లొసుగులు దుఃఖపడకుండా స్వీకరించు. అప్పుడు నువ్వు అహంకారాన్ని వదిలేసుకున్నవాడివి అవుతావు. అహంకారం లేక పోతే నీలో ప్రకాశించేది నేనేగా.

4. నేను నీకు నీ తప్పులు తెలియచేస్తున్నప్పుడు నేను నిన్ను స్వీకరించిన విధానాన్ని ఆస్వాదించు నేను నీకు నీ తప్పులు మాత్రమే చెప్పి. నీ తప్పులకు తగ్గ తీర్పు చెప్పట్లేదు కదా. అది ఆఖరి రోజున చెయ్యాలి అసలు Judgement ఆఖరి రోజున చెయ్యాలి కానీ నేను నిన్ను "నా వస్తువుగా" స్వీకరించాను కాబట్టే ఎప్పుడో చివరి రోజున చెయ్యాల్సిన పనిని ప్రతీ రోజూ చేస్తున్నాను. ఇంకా మెరుగుగా చేస్తున్నాను. ఏంటా మెరుగంటే తప్పులను overcome చేసే చిట్కా కూడా చెప్తున్నాను కదా. అంటే నీ ప్రతి రోజునూ, అంతిమ తీర్పు రోజు కన్నా ఎంతో గొప్ప రోజుగా చేస్తున్నాను కదా. దానిలో నా స్వీకరింపును ఆస్వాదించు నాచేత ప్రేమించబడతావు.
5. నీ లొసుగులు నీకు చెప్పినందుకు నన్ను కఠినాత్ముడిగా స్వీకరించకు, చివరి రోజుమాటలు ముందే చెప్పి నిన్ను శిక్ష నుండీ తప్పించిన ప్రేమ స్వరూపిగా స్వీకరించు. ఇన్ని రోజుల నా స్పీచ్ వెనకాల దాగివున్న నా ప్రేమని చూడు ఒక్కసారి నీకు ఈక్షణమే విముక్తి లభిస్తుంది. నీ తప్పు ఒప్పుల చిట్టా తొలగించబడుతుంది.

6. నీ తప్పులను చూడటం, వాటిని అంటాల్సిన అవసరం నాకు లేదు. నేను నేనుగా దేనినీ అంటక వుంటాను. అలాంటి నేను నా ఖజానాను, నా Research ను, నా నిజాన్ని నీ ముందు పెడ్తున్నాను అంటే నా కృప నీపై ఎంతగా వర్షిస్తుందో చూడు, ఆనందించు, ఆస్వాదించు.
7. ఇతరుల మీద నాకు complaint చేసి రెచ్చగొట్టకు వదే వదే ఇతరుల తప్పులు నా ముందు ఏకరవు పెడితే, నన్ను కొంచెం strict గా maintain చేయమంటే నా క్షమ, కృప నేను వెనక్కు తీసుకోవాల్సి వస్తుంది. నాకు ఎవరి మీద క్షమ, కృప రాదు. ఇప్పుడు కూడా నేను నా అంతట నేను నిన్ను స్వీకరించి క్షమ, కృపలను కలిగి వుండాలి అని అనుకుని కలిగి వున్నాను. నువ్వు నేను ఎంత గొప్పవాడినో అర్థం చేసుకో నేను ఏమి నీకోసం కావాలని కలిగి వున్నానో తెలుసుకో. తెలుసుకుని వాటిని పోగొట్టుకోకుండా చూసుకో, నువ్వు ఇతరుల తప్పులను చెప్పి, చూడమని చెప్తే నేను క్షమ, కృపలను వదిలేస్తే మళ్ళీ స్వీకరించను తిరిగి స్వీకరించాల్సిన అవసరం నాకు లేదు. కాబట్టి నాతో ఏదైనా చేయి. చేతనైతే స్తుతించు, పూజించు, ఆనందించు. కానీ ఇతరుల తప్పులు నాకు చెప్పి control చెయ్యి అని మాత్రం చెప్పకు. చెప్తే నష్టపోయేది నువ్వే. కృప, క్షమ లేని కఠినాత్ముడిగా నన్ను చేసిన వాడవు అవుతావు.
8. ప్రతి వాళ్ళు నీ కృప నాకు చాలు దేవా! అని అనేది ఇందుకే ఎందుకంటే కృప వుంటే తీర్పు రోజుకన్నా మెరుగైన రోజులు ప్రతిరోజు అవుతుంది. కాబట్టి నువ్వు అలిగా feeling లోకి వెళ్తే, దుఃఖిస్తే అది చూడలేక నేను నీ తప్పులు, చిట్కాలు చెప్పను. అంటే నా క్షమకు, కృపకు దూరమై చివరి రోజు తీర్పుకు, శిక్షకు దగ్గరవుతావు.
9. నేను నీ తప్పులను వాటి నివారణను నీకు చెప్పి నేను నిన్ను స్వీకరించిన విధానం, క్షమించిన విధానం, నా ఇష్టం, ప్రేమ నిరూపించుకున్నాను. మీరు దుఃఖించకుండా, చర్చించకుండా, తర్కించకుండా, కినుక వహించకుండా స్వీకరించి మీ ఒప్పుదలను ఇష్టాన్ని, ప్రేమను నిరూపించుకోండి.
10. భగవంతుడి మాటను స్వీకరించకపోవటం, దానిని సరిగా అర్థం చేసుకోకపోవటమే భగవంతుడి దృష్టిలో తప్పు. మిగతావేవి, నువ్వు అనుకునేవి భగవంతుడి దృష్టిలో తప్పుకావు. కాబట్టి
స్వీకరించు అర్థంచేసుకో తప్పుచేయకు.



## ఆది గురు దక్షిణ - ఏడవ రోజు

ఆది గురు బ్రహ్మోత్సవాలు ముగింపుకు వచ్చేసాయి. 6 రోజుల నుంచి నేను ఆదే పనిగా మీకు ఎన్నో వారాలు, ఎన్నో గిఫ్ట్ ఇస్తున్నాను.

1. మీరు భగవంతుడు అని credit ఇచ్చాను.
2. భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి, భగవంతుడిగా ఎలా నిలబడాలి, తిరిగి భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి? అనే అతి గొప్ప రహస్యాన్ని ఇచ్చాను.
3. దేనినైనా సాధించేది నీ ఇష్టమే అని ఇష్టం యొక్క ప్రాముఖ్యతను చెప్తుకుంటూ ఆ ఇష్టం నేనే create చేయాలని అతి పెద్ద రహస్యం చెప్పాను. ఇష్టం మార్గం కాదు, గమ్యం కాదు. ఇష్టంలోనే వుండాలి, వుండాలి, వుంటూనే వుండాలి. ఇష్టం లేక పోతే నీకు జీవం లేదు. ఇష్టం అంటే నీ జీవం.
4. నా చేత ప్రేమించబడాలంటే ఎలాగో చెప్పాను. ఎలా వుంటే నాకు మనసు అవుతుందో చెప్పాను. నా మనసు, నీ హృదయం, నా ఇష్టం, నా అయిష్టం, నా చిరాకు అన్నీ నేను చెప్తే కానీ ఎవరికీ తెలీదు. నాకు చెప్పాల్సిన అవసరం లేదు. కనీసం బాధ్యత లేదు, బంధం అసలే లేదు. అయినా చెప్తున్నాను. కేవలం నేను చెప్పాలి అనుకొన్నాను చెప్పాను.
5. ఆశీర్వాదం ఇచ్చి, ఎలా నిలుపుకోవాలో చెప్పాను.
6. తప్పు అంటే ఏమిటో తెలియచెప్పి, దాని నుంచీ release చేసాను. నీకు తీర్పు, శిక్ష లేకుండా చేసాను. ఇన్ని చేసాను. అన్నీ నేనే చేసాను. అన్నీ నేనే అయి చేసాను అంతా నేనే అయి చేసాను. అన్నీ నేనే అయి చేసాను అంటే సర్వాధికారిలా నేనే వుండి, జీవిలాగా నేనే వుండి చేసాను. అంటే జీవి స్థాయిలో నన్ను నేను ఊహించుకుని చూసాను. కాబట్టే జీవి తప్పు ఒప్పులు, గుణగణాలు, లొసుగులు తెలిసాయి. పూర్తిగా తెలిసాయి. అలాగే సర్వాధికారి స్థాయిలో నేనే నిలిచి చూస్తున్నాను కాబట్టే మీ లొసుగులకు విసుగురాకుండా ఉపాయం చెప్పాను. అలా అన్నింటికి అన్నా తక్కువ స్థాయిలో వున్న జీవి నుంచీ, మహోన్నత స్థాయి, The Real Existance స్థాయి దాకా నేనే అయి చూసాను, చేసాను, చేస్తాను, అన్నింటికంటే నికృష్టమైన (మనిషి) జీవి దశలో కూడా నన్ను నేను ఊహించుకుని చూసాను కాబట్టే జీవే భగవంతుడు అయింది ఒక నిమిషం ఆ Real Existance

మామూలు జీవి స్థాయిలో వుండి లోనుగులు చూసింది కాబట్టి ఆ నిమిషం వల్లే జీవి భగవంతుడే అని credit వచ్చింది.

ఆ నిమిషం తర్వాత నేను Real గా అసలుగా వుంటూ వాటికి ఉపాయాలు, చిట్కాలు చెప్పాను.

ఇంత చేసాను అన్నీ నేనే చేసాను అంతా నేనే చేసాను. ఇన్ని సార్లు అన్నీ నేనే చేసాను అని ఎందుకు చెప్తున్నానంటే ఇన్ని చేసినా నువ్వు నాకు ఏమీ సమర్పించలేదుగా అంటే ఈ ఆదిగురువుకు గురుదక్షిణ సమర్పించలేదుగా. ఆరు రోజుల నుంచీ చూస్తున్నాను నాకు నా దక్షిణ ముట్టలేదు. ఏవేవో చేస్తున్నారు కానీ నేను ఎదురు చూస్తున్న గురు దక్షిణ నాకు ముట్టలేదు. అదేంటి మేము సమర్పించాము అంటారేమో. ఏమి సమర్పించారు?

1. మనసు, బుద్ధి సమర్పించాము అంటారా? అవి నాకిచ్చేస్తే మీరు నన్ను ఎలా ఆస్వాదిస్తారు? ఆనందిస్తారు? అవి లేకుండా నా ముందుకొస్తే, కళ్ళు లేని వాడు భగవంతుడిని చూసినట్లే వుంటుంది కదా? కాబట్టి మీ కల్మిన మనసు, బుద్ధి నాకు వద్దు. అయినా కుదురులేని మీ మనసు, బుద్ధి నాకెందుకు? కుదురైన మనసు, బుద్ధి ఒకటి నేను స్వీకరించాను. నాకు చాలు ఇక. ఆ మనసు బుద్ధితో నన్ను నేను ఎంతో ప్రేమగా ఆస్వాదించి, ఆనందిస్తున్నాను.
2. ధన్ సమర్పించారా? నేనిచ్చినదానిలో మారో వంతు కూడా నాకు సమర్పించలేదు. నేను ఇచ్చినది నాకు ఇవ్వటానికి కూడా మీ package నాకు సహకరించట్లేదు. ఇంక మీరేమి ఇస్తారు? ఇచ్చారు?
3. తన్, మన్, ధన్ సమర్పించావా? నేను ఏ నిమిషమైతే జీవి స్థాయిలో నిలిచి, జీవి సాధక బాధకాలు తెలుసుకొన్నానో, ఆ నిమిషమే జీవి యొక్క తన్ నాదైపోయింది. ప్రతి జీవి తన్ అంటే ప్రతి మనిషి శరీరం నాదై పోయింది. ఇక నువ్వు ప్రత్యేకంగా సమర్పించే తన్ ఏంటి? మన్, ధన్ గురించి పైన చెప్పానుగా.
4. బాబా నా ప్రేమను, ఇష్టాన్ని సమర్పించాను అంటావా. ఆ ప్రేమ, ఇష్టం నావేగా నేను పుట్టించినవేగా మరి నాకే సమర్పిస్తావా నీ ఇష్టాన్ని, నీ ప్రేమను నాకు సమర్పించేస్తే నువ్వు నన్ను ఎలా ఆస్వాదిస్తావు. పెట్రోలు లేని కారులో



ఎంత దూరం ప్రయత్నిస్తావు? ప్రయాణిస్తావు?

5. బాబా నా హృదయాన్ని సమర్పించాను అంటావా? నేను నీకు ప్రేమ పుట్టించింది హృదయంలోనే కదా. అంటే ఆ హృదయం నాది అనుకోనే కదా. అంటే నువ్వు ఇవ్వకమునుపే నీ హృదయాన్ని నేను అడగకుండానే తీసేసుకున్నాను కదా. ఇంక నువ్వు ఇచ్చేది ఏమిటి?
6. బాబా నా సర్వస్వాన్ని నీకు సమర్పించాను అంటావా. అసలు నీ దగ్గర ఏమి వున్నది. కొన్ని నాకు ఇస్తే నీకు పని అవ్వదు. కొన్ని నువ్వు ఇవ్వలేను. ఇంకొన్ని నేను తీసుకోలేను. మేలైనది ఏదైనా వుంటే అది నువ్వు ఇవ్వకుండా నేనే తీసేసుకుంటున్నాను కదా.
7. బాబా నా ప్రాపంచికం, ఆధ్యాత్మికం మీకు సమర్పించాను అంటారా? ప్రాపంచికం నాకు వద్దు అది నీ కర్మ ఫలితం అది నువ్వే అనుభవించాలి. కానీ నేను నీ మీద దయతో అది నీకు అంటకుండా చూస్తున్నాను కదా. నువ్వే అంటని ప్రాపంచికం నాకు ఎందుకు? నీ ప్రాపంచికం నీకే అంటకుండా చూస్తున్నాను దాన్ని నేనెలా అంటుతాను.
   ఆధ్యాత్మికం విషయానికి వస్తే అసలు నువ్వే ఆధ్యాత్మికం అంటూ పొందిన అనుభవాలు నా రహస్యాలు ముందు ఆనాయా? చెల్లుతాయా? మరి చెల్లని నాణాలు నాకెందుకు?
8. నా కాలాన్ని ఇచ్చాను అంటావా? కాలాన్ని కాలాతీతుడికి ఇస్తావా? అసలు నీ కాలం నీ చేతిలో వుందా? నువ్వు దానిని నా చేతిలో పెట్టటానికి!
9. ఈ క్షణాన్ని సమర్పించాను అంటావా? ఈ క్షణం నువ్వు సమర్పించినా, నేను దాని మీద అధికారాన్ని మాత్రం తీసుకుని ఆక్షణాన్ని తిరిగి నీ చేతిలోనే పెడతాను నన్ను ఆస్వాదించటానికి అంటే ఈక్షణాన్ని కూడా నేను నియంత్రిస్తాను కానీ స్వీకరించలేదు కదా!

మరి ఏది నా దక్షిణ? నా గురు దక్షిణ ఏది? ఏమి ఇవ్వాలో నువ్వే చెప్పు అని అంటే :- నీ దగ్గర ఒకటి వుంది దానితో నాకు సంబంధంలేదు. నీకు అవసరం లేదు. అది ఇచ్చేసేయి నీకేమిలోటురాదు, నీకేమి తగ్గదు, తగ్గక పోగా పూర్ణత్వం వస్తుంది. నాకు సంబంధం లేదు కాబట్టి నేను దాన్ని హ్యాండిల్ చెయ్యను. అది నీ చేతికి అందదు. ఆ waste time ఒకటి వుంది చూసావా దాన్ని వదిలేయి.

అదే నా గురుదక్షిణ. ఆ waste time నాకు సమర్పించకు నా కోసం దాన్ని వదిలేయి. వదిలేస్తావా? వదిలేస్తాను అని మాట ఇస్తేనే నేను చెప్తాను. అడిగి లేదనిపించుకోవటం దేనికి? నువ్వు ఖచ్చితంగా చేస్తాను అంటేనే చెప్తాను.

ఏంటంటే అది నీ గతం, నీ గతం నీ కర్మ ఫలితం దానికి నాకు సంబంధం లేదు. నువ్వు దానితో సంబంధం పెట్టుకోకూడదు. నాకు సంబంధం లేని వాటితో నీకెందుకు సంబంధం. కాబట్టి కర్మ ఫలితమైన నీ గతాన్ని వదిలేయి. అప్పుడు నువ్వు నీ కర్మఫలాలను కాక నన్ను అనుభవిస్తావు. నువ్వు నీ గతంతో సంబంధాన్ని పూర్తిగా వదిలేయి. నా కోసం వదిలేయి.

నా మీద ప్రేమని నిరూపించుకోవాలంటే నీ గతం వదిలేయటమే.

నా మీద నీకు మనసు రావాలంటే నీ గతం వదిలేయి. ఎందుకంటే నీ మనసు నీదైన గతంలో ఇరుక్కుపోయింది. విరిగిపోయింది, రావట్లేదు మరి ఎట్లా? ఎట్లా నీకు నా మీద ప్రేమ వస్తుంది?

శిథిలమైపోయిన, అయిపోయిన గతం కోసం నన్ను ప్రశ్నిస్తున్నావు. సందేహిస్తున్నావు. ప్రేమించలేక పోతున్నావు ఆస్వాదించలేకపోతున్నావు. ప్రాణం పోయాక కూడా నిన్ను జీవింప చేసే నీ ఇష్టం, ప్రేమ నీకు నా మీద రావట్లేదు. అంటే ప్రాణం వున్నా జీవం ఏది?

గతంలో వుండకు, నా చేతుల్లో వుండు. గతాన్ని తవ్వకు, నా ఖజానాను తవ్వితీసుకుపో గతంలో ఇరుక్కుపోకు, నా ప్రేమలో ఇరుక్కుపో గతం ఎంత గొప్పదైనా దాన్ని గుర్తు చేయకు. ఎంత గొప్ప ఆహారాన్ని తిన్నా, బంగారాన్ని తిన్నా, ఎవరూ తినలేని విలువైనది తిన్నా తెల్లారితే అది బయటకే వచ్చేదే. నువ్వు వదిలేసేదే.

అలాగే నీ గతం ఎంత గొప్పదైనా అది అయిపోయాక మలముతో సమానమే. దాన్ని అంటించుకోకు అది నిన్ను అంటనివ్వకు. అలాగే గతం ఎంత ఘోరంగా వున్న వదిలేయి. దానికోసం నన్నెందుకు ప్రశ్నించటం?

గతాన్ని తవ్వుకుంటే బయటపడేది నీ తప్పులేకదా. గతంలో చర్యలు ఎందుకు అలా జరిగాయో దానిలో నీ మేలు ఏంటో నీకు అర్థం కాదు. అది అలా జరిగి వుండబట్టే నువ్వు ఈ రోజు ఇలా నాతో వున్నావు. గతంలో జరిగింది నీకు కీడు లాగా అనిపించవచ్చు. కానీ తరచి చూస్తే అందులోనే నీ మేలు వుంది. అది నిదానంగా ఆలోచిస్తే ఆ మేలు అందుతుంది.



గతంలోని బాధలు, నీకు నచ్చనివి కొన్ని నువ్వు చేసుకున్నవే వాటికి నా బాధ్యత లేదు. గతంలోని కొన్ని విషయాలు నీకు నచ్చకపోయినా నిన్ను నిలబెట్టటానికి నీ మేలు కోసం నేను చేసినవే. మరి వాటిని ఎందుకు, ఎలా అని నన్నెందుకు సాధిస్తావు. నేను నీ గతంలో నీకు నచ్చని ఆ చర్యే చేసివుండకపోతే ఇప్పుడు నువ్వు నాతో వుండేవాడివి కాదు. మళ్ళీ చెప్తున్నాను. గతంలో నీకు నచ్చని ఆచర్య జరిగి వుండకపోతే నీ, నా సంబంధం ఏర్పడి వుండేది కాదు.

గతం వల్ల నాకు మనసు విరిగిపోయింది. గతం వల్ల నేను ఆనందించలేక పోతున్నాను అంటే అది ఎంత దురదృష్టకరం దాన్ని నువ్వే దాటాలి. నా మాటను నమ్మి గతంలోని మేలు గుర్తించి, గతాన్ని వదిలేయి. గతంలోని మేలును గుర్తించటం వల్ల నీకు నాపై ప్రేమ వస్తుంది. గతాన్ని వదిలేయటం వల్ల నాకు నీపై ప్రేమ వస్తుంది.

నన్ను ప్రేమించకుండా, నా చేత ప్రేమించబడకుండా బ్రతికినా ఉపయోగంలేదు, చచ్చినా విముక్తిలేదు. అది జరగాలంటే గతాన్ని వదిలేయి.

ఈ బ్రహ్మోత్సవాలలో నాకు గురుదక్షిణగా నీ గతాన్ని నా కోసం వదిలేయి. చెప్పేది విని అర్థం చేసుకుని వదిలేయి.

గతంలోకి వేలు పెడ్తున్న నీ చూపును వదిలేయి. ఆ వేలుని గతంలోనుంచి బయటకు తీసేయి. కుడిచేతి బొటనవేలు అడిగి నీ future ని తీసేయట్లేదు. గతంలోకి పెడ్తున్న వేలుని తీసేయమని అడిగి నీ గతాన్ని తీసేస్తున్నాను. నీకు నిజంగా నాపైన ప్రేమ వుంటే, గతాన్ని వదిలేయి. గతంలో జరిగింది నీ మేలే. గతంలో నీ కర్మ ప్రభావం వల్ల జరిగిన విషయాలు నేను నీకు మేలు కలిగేలా మలిచాను.

నీ తప్పులు నేను ఒప్పులుగా చూసాను.

నీ చేతలు నా చేతలుగా చూపి పోనీ నేనే చేసానులే వదిలేయి అంటున్నాను. విని వదిలేయి. నీ కర్మను కూడా నీకు మేలుగా మార్చిన నా కోసం నీ గతాన్ని వదిలేయడం తేలికే.

దక్షిణ ఇచ్చేయండి అందరూ. ఇది అందరినీ అడుగుతున్నాను. అందరినీ అడిగే అది గురు దక్షిణ ఇచ్చేయండి.

ఎవరు ముందు ఇస్తారో వారు మరింత ధన్యులు.

## ఎనిమిదవ రోజు

గతాన్ని ఆదిగురు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆది గురువుకోసం వదిలేసి ఆది గురువుకు గురుదక్షిణ సమర్పించారు.

ఎవరైనా ఇంకా సమర్పించని వాళ్ళు వుంటే సమర్పించేయండి.

ఎందుకంటే :- భగవంతుడు మన దగ్గర వున్నది ఒకటి స్వీకరిస్తే, ఒకటికి వంద రెట్లు returns ఇవ్వాలి కదా.

సమర్పించిన వాళ్ళకే returns వస్తాయి. కాబట్టి returns ఇచ్చే ముందు మరోసారి మీకు గుర్తుచేస్తున్నాను. ఎవరైన సమర్పించని వాళ్ళు వుంటే సమర్పించేయండి. లేదంటే returns miss అవుతారు.

ఆది గురువు మీ గురు దక్షిణను ఒప్పుకుని దానికి వందరెట్లు మీకు తిరిగి ఇవ్వబోతున్నారు. అవి :-

1. గతాన్ని వదిలేయమన్నందుకు మీకు భవిష్యత్తును ఇస్తున్నారు. ఎలాంటి భవిష్యత్తు అంటే

   సుఖమయ, ఆనందమయ, సంతోషకరమైన జీవితం :

   భగవంతుడి కోసమే, భగవంతుడే అయి బ్రతకడం :

   భగవంతుడితోనే ఆనందాన్ని పంచుకోవడం :

   భగవంతుడిని ఇష్టపడుతూ, ప్రేమిస్తూ బ్రతికే బ్రతుకు అలాంటి బ్రతుకును భగవంతుడు పరిపూర్ణుడు అయిన ఆది గురువు ఇస్తున్నారు.

   అంటే గతాన్ని వదిలేసినందుకు ఆనందమయ, ఐశ్వర్యవంతమైన జీవితం ఇస్తున్నారు. భవిష్యత్తు ఇస్తున్నారు అందరికీ.

2. గతం వదిలేయడం వల్ల, భవిష్యత్తుకు ఆదిగురువు భరోసా ఇవ్వడం వల్ల నువ్వు ముందు, వెనక్కి, చూడక్కర్లేదు బరువు, బాధ్యతలు లేవు. ఆలోచన లేదు. దాని ఫలితమైన పనిలేదు. పనేలేదు కాబట్టి జయాపజయాలు లేవు. ఆందోళన లేదు, అలజడి లేదు, ప్రార్థన లేదు, ఏమీలేదు, ఏమీ లేదు,



   ఏమీలేదు.

   ఉన్నది ఒకటే అదే భగవంతుడు, అది నువ్వే. నీకు అన్నిటి నుండీ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించింది. ఇదే విముక్తి, ఇదే విడుదల, ఇదే మోక్షం.

   ఎవరైతే గతాన్ని వదిలేసి, భవిష్యత్తుపను భగవంతుడు ఇచ్చిన భరోసాను స్వీకరిస్తారో వారికి అందరికీ, అన్నింటి నుండీ విముక్తి లభించినట్లే. ఈ వారం రోజుల మాటలు మనసా, వాచ, కర్మణా స్వీకరించిన వారందరికీ మోక్షమే, విడుదలే.

3. అన్నిటి నుండీ విడివడిన, విడుదల కావింపబడిన మీరు ఇంక చేయాల్సింది అసలైన భగవంతుడిని ఆస్వాదించడం దానికోసం ఇష్టపడాలి. ఇష్టపడూ అంటే వస్తుందో రాదో అందుకే నేను ఏమై వున్నానో చెప్తాను. విన్న తర్వాత ఇష్టం అదే వస్తుంది.

★ నేను అసలును. అంటే నకలు లేనివాడను. నాలా ఇంకొకరు లేరు.

★ నేను ఆదిని అంటే మొదలును అనుభవించిన వాడిని, ఆ మొదలు "నేనే" అని అనుభవమైన వాడిని.

★ నేను పరిపూర్ణుడను అంటే పూర్తి అయిన వాడను. పరి అంటే మళ్ళీ మళ్ళీ పూర్ణత్వంను పొందగలను, ఇవ్వగలను. అంటే మొదటి నుంచి చివరి దాకా వెళ్ళగలను, తీసుకువెళ్ళగలను

★ నేను గిరిధర్‌వాణిని

★ నేను సత్యాన్ని

★ నేను నిత్యాన్ని

★ నేను ఆనందదాతను

★ నేనే కర్త, కర్మ, క్రియ, క్రియ కూడా నేనే కాబట్టి నీకు అంటకుండా వుంటోంది.

★ నిత్యమూ సుఖిస్తున్నది, ఆనందిస్తున్నది నేనే

★ నేను సర్వసమర్థుడను

* నేను ఆశ్చర్యకరుడను
* నువ్వు అబ్బురపడి, విస్మయం నొందే చాకచక్యం నా సొంతం.
* తేట తెల్లంగా, సర్వాన్ని అవగతం చేసుకోవడం నా సొంతం అంటే అన్ని కళ్ళతో చూసి చెప్పడమే కాక, కంటితో చూడకుండా సర్వాన్ని గ్రహించగల్గేది నేను ఒక్కడినే
* ప్లాన్ లేకుండా పని చేయడమే నా విశిష్ట పద్ధతి. నా దగ్గర లేనిది ఏమీ లేదు కాబట్టి నేను దేనికీ ప్లాన్ వెయ్యను.
* నేను ఏదీ తెలుసుకోనే అదే నాకు తెలియబడుతోంది అంటే సర్వం నాకు లొంగి వుంది. నేను సర్వాధికారిని.
* నీ ఏ ప్రశ్నకైనా నా దగ్గర సమాధానం వుంది. అంటే నేనే సమాధానాన్ని
* నేనే ఆదిగురువును
* నిత్య సత్యపరంధామం నాకు సొంతమైనది.
* నీ కర్మ నీకు అంట కుండా చేసాను అంటే నేనే నీ రక్షకుడను
* నేనే జీవిని (ఇది ఎవరూ అనే ధైర్యం చేయరు. నువ్వు భగవంతుడివి అంటే ఒప్పుకుంటారు కానీ నువ్వు జీవి అంటే ఒప్పుకునే ధైర్యం చేయరు. కానీ నేను జీవిని అని ధైర్యంగా ఒప్పుకుంటాను. జీవం అంటే ఏమిటో నాకు తెలుసు)
* నేను నిత్యజీవిని
* నేను భగవంతుడను
* నేను జీవలక్షణాలను లొంగదీసుకుని, వాటి సహాయంతో నాటకం ఆడే వాడను.
* నేను అరిషడ్వర్గాలను జయించాను. అంటే విజయం నేనే.
* నేను ధైర్యాన్ని
* నేను అహాన్ని అవును అహంకారమును అవసరానికి వాడుకోగలను కాబట్టి నేను అహాన్ని AK 47 లాగా కలిగి వున్నాను. నేను అహాన్ని నిలుపుకున్నాను



కాబట్టే అసలులో Exist అయ్యాను. అసలుగా Exist అయ్యాను. అంటే AK47 లాంటి నా అహానికి పర్మిషన్ వుంది, లైసెన్స్ వుంది.

* నేను పరిశుద్ధుడను
* నేను సమస్తాన్ని కలిగివున్నాను.
* సమస్తమూ నాలోనే వుంది.
* అంటే నేను వదిలేసుకోవాల్సినవి ఏమీలేవు.
* నా రికార్డు నాకు అనుగుణంగా వుంటుంది. నా ప్రతిచర్య పాసిటివ్‌గానే మారి నాకు తప్పు అన్నది రికార్డులో వుంచట్లేదు. అంటే సత్యం నా సేవకురాలు కాబట్టి నా ప్రతి చర్యకి సత్యం మార్జిన్ లాగా వచ్చి, ఏమాత్రం ఎక్కువ తక్కువ కాకుండా చూసుకుంటోంది.
* సత్యం నా సేవకురాలు కాబట్టి నాకు పాపపుణ్యాల లెక్కలు లేవు.
* సత్యం నా సేవకురాలు కాబట్టి నాకు వివేకం అక్కర్లేదు అంటే నేను విచక్షణతో పనిచెయ్యక్కర్లేదు. సత్యమే సరి చేస్తుంది.
* నేను అన్నింటి నుండీ ఆకరుకు వివేకం నుంచీ కూడా విడుదల పొందినవాడిని
* నాకు వివేకం, సత్యం, నిజం ఏదైనా నా సేవకులే అంటే అవి నాకు లొంగి పనిచేస్తుంది. నా ఆజ్ఞ లేకుండా, నా ప్రమేయం లేకుండా పనిచేస్తున్నాయి. అంటే నన్ను ఏదీ అంటట్లేదు. అన్నీ నన్ను అంటక సేవిస్తున్నాయి. అంటే నేను సర్వాతీతుడను.
* అన్నీ నాకు లొంగి వున్నాయి కాబట్టి నేనే యజమానిని
* అన్నింటికి నేనే యజమానినైనా నేను దేనికీ ఆజ్ఞలు వేసి పనిచేయట్లేదు. సేవకులు వాటంతట అవే పనిచేస్తున్నాయి. అంటే నేనే సేవకుడిని.
* నేనే యజమానిని, నేనే సేవకుడిని
* అపరిశుద్ధాన్ని తొలిగిస్తున్నాను అంటే అదీ నేనే.
* అంతా నాకు లొంగి వుంది కాబట్టి నేను అప్పటికప్పుడు సహజంగా

Spontanious గా react అవుతున్నాను.

- ★ నేనే హాస్యాన్ని
- ★ అడ్డులేనివాడిని వెలుగునైనా చెక్క, అవుతుంది. నన్ను ఆపగల్గినది లేదు. అంటే నేను వెలుగును కాదు. వెలుగు నాలోనిదే కానీ నేను వెలుగు మాత్రమే కాదు. దేనిలో నుండైనా చొచ్చుకుపోగలను.
- ★ అంతరార్థాన్ని నేను
- ★ రహస్యాన్ని నేను
- ★ రహస్యం నాకు లొంగి వుంది. నేను లొంగదీసుకున్నాను.
- ★ ఖజానా నేనే
- ★ ఖజానా నాకు లొంగి వుంది. నేను లొంగదీసుకున్నాను.
- ★ అంటే నేనే ఖజానా, లొంగదీసుకున్న చర్య, నేనే, లొంగ దీసుకున్నది నేనే అంటే కర్త, కర్మ, క్రియ నేనే
  అంటే ధ్యాత, ధ్యానము, ధ్యేయము నేనే
- ★ నేనే మార్గము
- ★ నేనే గమ్యము
- ★ నేనే ఫలితము
- ★ నేను లేనిదే ఏమీలేదు.
- ★ నేను ఎంత తక్కువ స్థాయిలో నైనా ఫీల్ కాక వుండగలను. ఎంత ఎక్కువ స్థాయిలోనైన అహంకారం లేక మనగలను అంటే అది, అంతములేని వాడను.
- ★ ఖజానా నాది కాబట్టి, సకల భోగ భాగ్య ప్రదాతను నేనే.
- ★ ఖజానా నాది అయినా అంతరంగంలో భోగిస్తూ, బాహ్యానికి నీ మీద ఆధారపడినట్లు కనిపిస్తున్నా. అది నీ భాగ్యము.
- ★ నేను ఇది అని బల్లగుద్ది చెప్పి నిరూపించగల్గుతున్నాను. నేను నిజం, నా పలం నిజం.
- ★ నాకు అందరూ ఒక్కటే అన్న నీతి సొంతం



- ★ సత్యం నా సేవకురాలు కాబట్టి నీతి విజాయితీలు నేనే
- ★ నేను ఆశ్రయించిన గురువు, దైవం నేనే, వారిని దాటి నేనే అన్నదే నా అనుభవం.
- ★ నా గురువు, నా దైవం నేను కాబట్టే వారిని మించి నన్ను వెళ్ళనిచ్చారు.
- ★ జ్ఞానం, విజ్ఞానం నా మెరుపులు
- ★ తత్వం నా నగ దాని మెరుపులు జ్ఞానం, విజ్ఞానం.
- ★ ప్రతిదీ నాకు ఆభరణమే అంతా నాకు శోభనే ఇస్తుంది. అంటే నేను సర్వాలంకార భూషితుడను.
- ★ సౌందర్యము నేనే.
- ★ పదహారు కళలు నేనే.
- ★ నా మనసు నేనే. దానికి మనసు, బుద్ధి, ఎరుక, స్పృహ అనే నాలుగు అవయవాలు వున్నాయి. కాబట్టి అది నేనే.
- ★ బుద్ధి నేనే
- ★ ఎరుక నేనే
- ★ స్పృహ నేనే
- ★ ఆత్మ నేనే
- ★ ఆత్మలో అంతరాత్మ నేనే
- ★ విద్యతో కాక విద్వత్తుతో నేను "నేనై" వున్నాను కాబట్టి సకల విద్యలు నాకు లొంగి వున్నాయి.
- ★ అంతా నేనే
- ★ నేను కానిది సృష్టించబడటం లేదు కాబట్టి నేనే సృష్టికర్తను.
- ★ దేన్నైనా ధైర్యంగా నెట్టేయగల్గుతున్నాను అంటే అంతా నేనే అనే నా అనుభవం.
- ★ నేను మర్యాదస్తుడను అంటే అందరికీ మర్యాదనిస్తాను అంటే అంతా నేనే అనే నా అనుభవం.
- ★ నేనే శక్తిని, ముక్తిని

★ నేనే శక్తిరహితుడను, యుక్తి రహితుడను

★ నేనే అనంతుడను

★ అనంతమైన ప్రతిది నేను ఎరిగితిని కావున నేనే సర్వజ్ఞుడను.

★ నేనే సమస్తము, సర్వము.

ఇదీ నా విశ్వరూపం, స్వస్వరూపం. నాదైన నా రూపం. ఈ రూపాన్ని మీకు దర్శింపచేసాను. మీరు ఇచ్చిన గురుదక్షిణకు నేను తిరిగి ఇస్తున్న గిఫ్ట్. నేను చెప్పుకున్న నా గుణాలు, లక్షణాలు మీరు వినటమే కాక, మనసా, వాచా, కర్మణా స్వీకరిస్తే, ఆ లక్షణాలు, గుణగణాలు అనుభవింపచేయగలవాడను. నా స్వస్వరూప దర్శనమే మీకు ఆది గురు బ్రహ్మోత్సవాల చిరుకానుక. అసలైన, భగవంతుని ఉనికిని, Existance అందరూ తమ అంతటతము గుర్తించాలని భగవంతుడి ఆశ. అది జరిగే అవకాశం తక్కువ ఎందుకంటే నా గురించి నేనే చెప్పుకోవాలి. లేకపోతే తెలీదు. ఇప్పటికైనా నన్ను ప్రేమగా స్వీకరించండి. ఆ భగవంతుడు ఓ ఇదేనా భగవంతుడంటే అని తప్పదనట్లు స్వీకరించవద్దు, భయంతో స్వీకరించొద్దు అవసరం కోసం స్వీకరించవద్దు. నన్ను, నా సుగుణాలను ఒప్పుకోగల్గి స్వీకరించగల్గి, ఇష్టపడి, ప్రేమించు.

ఒప్పుకోగల్గితే నేను, నా గుణాలు, ఖజానా, నీకే వాటి కోసం ఒప్పుకోకు. నీ కోసం నన్ను ఒప్పుకో అప్పుడు నేను, నా ఖజానా నీకే.

"నేనే భగవంతుడిని" అని ఇంత public గా చెప్తున్నప్పుడు ఒప్పుకోకపోతే బాగుండదని ఒప్పుకోకు. నిజంగా ఒప్పుకుని ఇష్టపడు.

నన్ను ఇష్టపడిన నువ్వు కూడా నేనే

ఇష్టపడని నీకు నాతో సంబంధం లేదు. ఇష్టపడినట్లు నటించకు

"సత్యం నా సేవకురాలు జాగ్రత్త".

